ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
31-10-2024
గురువారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 56 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి

## భారీగా తగ్గనున్న పెట్రోల్, డీజీల్
పెట్రోల్ పై రూ. 5, డీజిల్ పై రూ.3

**శుభాకాంక్షలు**

పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు
దీపావళి పండుగ శుభాకాంక్షలు.

దీపావళి సందర్భంగా నేడు (31-10-2024) మా ఆఫీస్ కు సెలవు. కావున శుక్రవారం (01-11-2024) సంచిక వెలువడదు. పునర్దర్శనం శనివారం.

- మోతె రఘు తిరుపతి రెడ్డి,
సిఎండి, జయభేరి దినపత్రిక

# తెలంగాణ నుంచే మోడీ పై యుద్ధం ప్రకటించాలి



**✍ జయభేరి, హైదరాబాద్ :**


గాంధీ భవన్ లో కుల గణనపై అవగాహన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడుతుందని సామాజిక, ఆర్థిక రాజకీయ కులగణన చేస్తామని రాహుల్ గాంధీ మాట ఇచ్చారు. సెప్టెంబర్ 17న తుక్కుగూడ సభలో సోనియాగాంధీ గారు కూడా తెలంగాణ ప్రజలకు మాట ఇచ్చారు. రాజకీయాల్లో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా, అడ్డంకులు వచ్చినా ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చడంలో సోనియమ్మ సఫలీకృతం అయ్యారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసి ఇచ్చిన మాట నెరవేర్చారు. గాంధీ కుటుంబం ఒక మాట ఇస్తే హరిహరాదులు అడ్డు వచ్చినా అది నెరవేర్చి తీరుతుంది. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట నిలబెట్టడం ఇక్కడున్న ప్రతీ ఒక్కరి బాధ్యత. రేవంత్ రెడ్డి రెడ్డినా, మహేష్ గౌడ్ గౌడా అనేది కాదు. మనం మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టే వారసులం. రేవంత్ రెడ్డి కి ప్రత్యేక గుర్తింపు ఏమీ లేదు.. కాంగ్రెస్ పార్టీనే రేవంత్ రెడ్డికి గుర్తింపు ఇచ్చింది. మీరంతా కష్టపడితేనే నాకు ఈ బాధ్యత వచ్చింది..గాంధీ కుటుంబం మాట ఇచ్చిందంటే మరో చర్చకు తావు లేదు... చర్చకు అవకాశం ఇచ్చారంటే వారు పార్టీ ద్రోహులేనని అన్నారు.

2 లో

## గ్యాస్ సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం
# నిధులు చెల్లింపులు

- 3 ఉచిత సిలిండర్ల సరఫరా సజావుగా జరిగేలా చూడాలి
- సిఎం చంద్రబాబు ఆదేశాలు

**✍ జయభేరి, అమరావతి:**




సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం రాష్ట్రంలో అమల్లోకి వచ్చింది. దీపం2 పథకానికి రాష్ట్రం ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్6 హామీల్లో భాగంగా ఇచ్చిన యేడాదికి 3 గ్యాస్ సిలిండర్ల పథకానికి ఖర్చయ్యే నిధులను సీఎం చంద్రబాబు చేతుల మీదుగా గ్యాస్ సరఫరా చేసే పెట్రోలియం సంస్థలకు అందజేశారు. బుధవారం సచివాలయంలోని మొదటి బ్లాక్ లో హిందుస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం కార్పొరేషన్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి ఈ సబ్సిడీ మొత్తాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ తో పాటు దీపం పథకం లబ్దిదారులు తెనాలి నుంచి బాలమ్మ, ఏలూరు నుంచి భవానీ, విజయవాడ నుంచి మంగతాయారు, సివిల్ సప్లై శాఖ అధికారులు, పెట్రోలియం సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.













▶▶ మొదటిపేజీ తరువాయి

## మోడిపై యుద్ధం ప్రకటించాలి

పార్టీ ఎజెండాతోనే ప్రజల్లోకి వెళ్లాం.. పార్టీ విధానాన్ని అమలు చేయడమే మన ప్రభుత్వ విధానం. అందుకే కాంగ్రెస్ పార్టీ ఐడియాలజీతో సంబంధం ఉన్న నిరంజన్ ని బీసీ కమిషన్ చైర్మన్ గా నియమించుకున్నాం. పని చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నా... ప్రతీ క్షణం సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ క్యాడర్, లీడర్స్ పై ఉంది. కుల గణనపై సమన్వయం చేసుకునేందుకు 33 జిల్లాలకు 33 మంది అబ్జర్వర్స్ ను నియమించాలని సూచిస్తున్నా. బాధ్యతగా పని చేయండి... మీ కష్టానికి ఫలితం తప్పకుండా ఉంటుంది. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట అమలు చేసే క్రమంలో ఎవరు అభ్యంతరకరంగా వ్యవహరించినా వారిని పార్టీ క్షమించదు.దేశానికి తెలంగాణ ఒక మోడల్ గా మారాలి.. ఆ దిశగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలి.తెలంగాణ మోడల్ దేశంలో రాహుల్ గాంధీ ని ప్రధానిని చేసేలా ఉంటుంది.నవంబర్ 31లోగా కులగణన పూర్తి చేసి భవిష్యత్ యుద్ధానికి సిద్ధం కావాలి. తెలంగాణ నుంచే నరేంద్రమోదీపై యుద్ధం ప్రకటించాలని అన్నారు.

కులగణన ఎక్స్ రే మాత్రమే కాదు.. ఇది మెగా హెల్త్ చెకప్ లాంటిది.. ప్రభుత్వ ఆదాయాన్ని సామాజిక న్యాయం ప్రకారం పంచడమే కాంగ్రెస్ విధానం.భవిష్యత్ లో కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో మన మోడల్ ను పరిగణనలోకి తీసుకునేలా మోడల్ డాక్యుమెంట్ ను కేంద్రానికి పంపుతాం. ప్రతిపక్షాలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా డీఎస్సీ పూర్తి చేసి ఉద్యోగ నియామక పత్రాలు అందించాం. రాజకీయ మనుగడ కోసం అడ్డంకులు సృష్టించినా 10నెలల్లో 50వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించాం.గ్రూప్ 1 విషయంలోనూ ప్రతిపక్షాలు రకరకాల అపోహలు సృష్టించి అడ్డుకోవాలని చూశాయి.జీవో ఇచ్చినపుడు, నోటిఫికేషన్ ఇచ్చినప్పుడు, ప్రిలిమ్స్ ఫలితాలు ఇచ్చినపుడు కోర్టుకు పోలేదు.కానీ మెయిన్స్ నిర్వహించే సందర్భంలో జీవో 29పై కోర్టుకు వెళ్లి అడ్డుకోవాలని చూశారు. సుప్రీంకోర్టు కూడా వారి పిటిషన్ ను కొట్టేసింది. కొంతమంది అగ్రవర్ణాల కోసమే గ్రూప్ 1 నిర్వహిస్తున్నారని, బలహీన వర్గాలకు అన్యాయం చేస్తున్నారని ఒక వాదన తీసుకొచ్చారు... సెలక్ట్ అయిన 31,383 మందిలో 10శాతం లోపు మాత్రమే అగ్రవర్ణాలు ఉన్నారని అన్నారు. 57.11 శాతం బీసీలు,15.38 శాతం ఎస్సీలు, 8.87 శాతం ఎస్టీలు, 8.84 ఈడబ్ల్యూఎస్ కోటాలో సెలక్ట్ అయ్యారు. స్పోర్ట్స్ కోటాలో 20 మంది సెలక్ట్ అయ్యారు. పార్టీకి నష్టం చేకూర్చేలా ఎవరైనా ఇష్టానుసారంగా మాట్లాడితే పార్టీ సహించదు. రేవంత్ రెడ్డి చట్టాన్ని అమలు చేస్తాడు తప్ప... వ్యక్తిగత ఎజెండాతో పనిచేయడు. ప్రతిపక్షాల కుట్రలను ప్రతీ ఒక్కరు తిప్పికొట్టాలని అన్నారు.

## విజయమ్మ లేఖపై స్పందించిన వైసీపీ



**జయభేరి, విజయవాడ, అక్టోబరు 30:**

వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబంలో ఆస్తుల వివాదం మరో మలుపు తిరగడం ఖాయంగా కనిపిస్తోంది. షర్మిల చెబుతున్న మాటల్ని సమర్థిస్తూ జగన్ తో పాటు వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి చేస్తున్న ప్రకటనలు అన్నీ అసత్యాలని విజయలక్ష్మి తన బహిరంగలేఖలో తేల్చేశారు. ఆస్తుల వివాదంలో అసలేం జరిగిందో చెప్పారు. ఆమె చెప్పిన దాని ప్రకారం షర్మిలకు అన్యాయం జరుగుతోంది కాబట్టి తాను షర్మిలవైపు ఉన్నానని చెర్పారు. అంటే ఆస్తుల విషయంలో షర్మిలకు జగన్ అన్యాయం చేస్తున్నారని సొంత తల్లినే నేరుగా చెప్పినట్లయింది. ఇప్పుడీ అంశం ప్రజల్లోకి వెళ్లిపోయింది. నాలుగు గోడల మధ్య ఆస్తుల పంచాయతీ తేల్చుకుంటే బయట అసలు చర్చ జరిగేదే కాదు. నిజానికి ఇలాగే పరిష్కరించుకున్నారని కానీ జగన్ అడ్డం తిరగడం వల్లే సమస్య వచ్చిందని ఇప్పుడు కోర్టుకు వెళ్లడం వల్ల బహిరంగమయిందని వైఎస్ విజయమ్మ లేఖతో స్పష్టమయింది. మాజీ ముఖ్యమంత్రి ఇంట్లో ఆస్తుల వివాదం పబ్లిక్ లోకి వస్తే ఖచ్చితంగా అది హాట్ టాపిక్ అవుతుంది. ఇప్పుడు అదే జరుగుతోంది. కుటుంబ పెద్దగా ఉన్న విజయమ్మ కూా ఆస్తుల్ని నలుగురు మనవళ్లు, మనవరాళ్లకు సమానంగా పంచాలని లేఖ ద్వారా తేల్చేశారు. కానీ దానికి జగన్ మోహన్ రెడ్డి వ్యతిరేకంగా ఉన్నారు. స్వయంగా ఎన్సీఎల్టీలో కూడా పిటిషన్ వేశారు.అందరి దృష్టి జగన్ మోహన్ రెడ్డి వైపే ఉంది. ఆస్తుల వివాదాన్ని తన బిడ్డలే పరిష్కరించుకుంటారని విజయమ్మ చెప్పింది. ఇద్దరూ రాజకీయాల్లో ఉన్నారు కాబట్టి ఈ అంశంపై ఇద్దరూ ఎంత త్వరగా రాజీకీ వస్తే ఇద్దరికీ అంత మంచిది. కానీ జగన్మోహన్ రెడ్డి తాను అనుకున్నదే చేసేలా ఉంటుందని ఎవరైనా రాజీపడేలా ఉండదని అనుకోవచ్చు. అన్నీ ఆలోచించిన తర్వాతనే తల్లి విజయమ్మతో పాటు సోదరి షర్మిలపై కోర్టుకెళ్లారని .. ఇందులో ఇక వెనక్కి తగ్గేదేమీ ఉండదని అంటున్నారు. వైఎస్ ఉన్నప్పుడు పంచి నఆస్తులు కాకుండా తన వ్యాపారాల నుంచి ఒక్క రూపాయి కూడా షర్మిలకు ఇవ్వాలని ఆయన అనుకోవడం లేదు. అది తన స్వార్జితం అని అంటున్నారు. అందుకే తల్లి చెప్పినప్పటికీ ఆస్తులు పంచే అవకాశాలు ఉండవని వివాదాన్ని కొనసాగిస్తారని.. కోర్టులోనే తేల్చుకుంటారని అంటున్నారు. ఆస్తుల వివాదంపై ఇక పార్టీ నుంచి ఎవరూ మాట్లాడవద్దని కోర్టులోనే వాదనలు వినిపిద్దామని వైసీపీ మూడు రోజుల కిందట ప్రకటన చేసింది. అయితే ఇప్పుడు విజయమ్మ బహిరంగ లేఖ రాయడంతో వైసీపీకి కొన్ని చిక్కులు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో జగన్ పులివెందుల పర్యటనకు వచ్చారు. అక్కడ కీలకమైన ప్రకటన చేసేందుకే వచ్చారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. విజయమ్మ లేఖపై స్పందించి ఆస్తుల వివాదాన్ని పరిష్కరించకుంటారా లేకపోతే.. తల్లి కూడా సోదరితో జత కలిసి తనపై కుట్రలు చేస్తున్నారని ఆరోపించి.. తన బాట తనదేనని చెబుతారా అన్నది ఆసక్తికరంగా మారింది.

## దర్శన్ కు మధ్యంతర బెయిల్

**జయభేరి, బెంగళూరు, అక్టోబరు 30:**

ఋకాస్వామి హత్యకేసులో ఐదు నెలలుగా జైలు జీవితం గడుపుతున్న కన్నడ నటుడు దర్శన్. ఎట్టకేలకు అతనికి బెయిల్ మంజూరు అయ్యింది. దర్శన్‌కు కర్ణాటక హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. దర్శన్ ఆరోగ్య సమస్యను పరిగణనలోకి తీసుకుని ఆరు వారాల పాటు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో పాటు మధ్యంతర బెయిల్‌కు తగిన షరతులను న్యాయస్థానం విధించింది.అంతకుముందు కింది కోర్టులో దర్శన్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ తిరస్కరించింది కోర్టు. అనంతరం దర్శన్ తరపు న్యాయవాది సీవీ నగేష్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దర్శన్ ఆరోగ్య సమస్య బెయిల్ మంజూరు చేయాలని హైకోర్టులో అభ్యర్థించారు. దర్శన్‌కి తీవ్రమైన వెన్నునొప్పి ఉంది.. అలాగే శస్త్రచికిత్స అవసరం. చికిత్స ఆలస్యమైతే పక్షవాతం వస్తుందేమోనని అనుమానం ఉందని డాక్టర్ ఇచ్చిన నివేదికను దర్శన్ తరపు న్యాయవాది కోర్టుకు సమర్పించారు.దర్శన్ ఆరోగ్య సమస్యలపై నివేదిక ఇచ్చేందుకు మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రసన్నకుమార్ కోర్టు ముందు వాదించారు. అలాగే ఇప్పుడు సమర్పించిన డాక్టర్ రిపోర్టులో దర్శన్‌కు చేయాల్సిన సర్జరీ, కోలుకోవడానికి పట్టే సమయం సరిగ్గా లేదని వాదించారు. ఇరు పక్షాల వాదనలు విన్న జస్టిస్ విశ్వేశ్వర్ భట్ ఇప్పుడు 'విచారణలో ఉన్న ఖైదీకి వైద్యం చేయించుకునే హక్కు ఉందని' అని పేర్కొంటూ షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ మంజూరు చేశారు. అయితే ఇది ఆరు వారాల మధ్యంతర బెయిల్.

# రవి అస్తమించిన తిరిగి తొలిపొద్దయి పొడవదా..!?

- మార్పు కోసం వచ్చా.. కానీ అవకాశం దక్కలేదు...!?
- నకిరేకల్ కాంగ్రెస్ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించిన..
- నమ్మిన వారే వట్టి చేయి చూపిస్తే....!?
- అయినా ప్రజల్లో ఉంటా! పార్టీ మనుగడకు కృషి చేస్తా..
- ఇది ఒకప్పటి నకరేకల్ సీనియర్ కాంగ్రెస్ లీడర్ దైద రవీందర్..





**నల్గొండ జిల్లా శాసనసభ నియోజకవర్గాల్లో పెద్దాయన మాటే శాసనంగా కొనసాగుతుంది అనే మాట ఆ నోట ఈ నోట బహిరంగ రహస్యంగానే వినిపిస్తున్నది. నమ్ముకున్న నేతలకు మాత్రం వట్టి చేతులే చూపిస్తున్నారు అన్న వాస్తవాలు బట్ట బయలవుతున్నాయి.. నకిరేకల్ నియోజకవర్గంలో గత 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నేనంటే నేనే ఎమ్మెల్యేను అని పోరాడుకున్న ఎస్సీ సామాజిక వర్గానికి సంబంధించిన నాయకులే ఇద్దరిలో ఎవరికి దక్కకుండా ఏకంగా మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కి టికెట్ లభించడంతో అవలీలగా నకిరేకల్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశాడు.**

**జయభేరి, నకరేకల్:**

ఎస్సీ సామాజిక వర్గం నుంచి రాజకీయాల్లో మార్పు తీసుకువద్దామని అత్యుత్సాహంతో ముందుకు వచ్చిన నకరేకల్ కాంగ్రెస్ సీనియర్ లీడర్ దైద రవీందర్ కొంత అసహనానికి గురైనట్టుగా కనిపిస్తోంది. అదేం లేదు కచ్చితంగా ప్రజల్లో ఉంటూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తా అంటూ పై పైకి చెబుతున్న, మనసులో మాత్రం నాయకులెవరు తనను గుర్తించలేదు!? అన్న బాధ కొట్టినట్టు తన మాటలో వినిపిస్తోంది.. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని గుండెకు హత్తుకొని పార్టీ మనుగడకు కృషిచేసిన దైద రవీందర్ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వాడు కావడం ఇందుకు ప్రధాన కారణమా..!? కోట్ల రూపాయలు ప్రజలకు ప్రజా సంక్షేమానికి ఖర్చుపెట్టి కనీసం ఎమ్మెల్యే టికెట్ దక్కకపోవడంపై ఎలాంటి కామెంట్ చేయకుండా ప్రజల సేవలోనే తాను నిలబడి గలగేంతవరకు ఉంటాను అంటున్న ఆయన మాటల్లో అంత నిజాయితీ అంత పట్టుదల చివరి వరకు కొనసాగేనా!?

అసలే నల్గొండ జిల్లా శాసనసభ నియోజకవర్గాల్లో పెద్దాయన మాటే శాసనంగా కొనసాగుతుంది అనే మాట ఆ నోట ఈ నోట బహిరంగ రహస్యంగానే వినిపిస్తున్నది. నమ్ముకున్న నేతలకు మాత్రం వట్టి చేతులే చూపిస్తున్నారు అన్న వాస్తవాలు బట్ట బయలవుతున్నాయి.. నకిరేకల్ నియోజకవర్గంలో గత 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నేనంటే నేనే ఎమ్మెల్యేను అని పోరాడుకున్న ఎస్సీ సామాజిక వర్గానికి సంబంధించిన నాయకులే ఇద్దరిలో ఎవరికి దక్కకుండా ఏకంగా మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కి టికెట్ లభించడంతో అవలీలగా నకరేకల్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశాడు. ఎమ్మెల్యే టికెట్ దక్కని దైద రవీందర్ మాత్రం ఎలాంటి కామెంట్లు చేయకుండా పార్టీని నమ్ముకుని పార్టీ విధేయుడుగా కాలాన్ని వెల్లబుచ్చుతూ ప్రజలతో మమేకం అవుతూ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తల, సాధారణ ప్రజల కుటుంబాల్లో విషాదం నిండిన సందర్భాల్లో వారికి ఆర్థికంగా చేదోడువాదోడుగా, వారికి ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తూ జీవితాన్ని గడుపుతున్నాడు.. పార్టీ నీకు ఏమి ఇచ్చింది అని ఒక మాట దైద రవీందర్ ను ప్రశ్నిస్తే.... పార్టీ నాకేమిచ్చింది, నేను పార్టీకి ఏమిచ్చింది అనేది ముఖ్యం అంటూనే..నేనే కోట్ల రూపాయలు పోగొట్టుకున్న పార్టీకి విధేయుడు గానే ఉంటూ ఎదురు చూడడమే నా వంతు గా మారింది అని సవినయంగా తన అభిప్రాయాన్ని వెల్లబుచ్చుతున్నాడు.. ఇంతకీ కాంగ్రెస్ అధిష్ఠానం నలగొండలో "ఆ పెద్దాయన" దీవెనలు దైద రవీందర్ కు ఉండేనా? లేదా అన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారుతుంది.!? నిజానికి 1994 నుంచి విద్యార్థి ఉద్యమాలతో మొదలైన దైద రవీందర్ రాజకీయ జీవితం అంచలంచలుగా ఎదిగి కాంగ్రెస్ పార్టీకి నమ్మిన బంటుగా, విధేయుడుగా తన పని తాను చేసుకు పోతూ గత ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా నాటి ప్రతిపక్షంలో ఉన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్య అనుచరుడిగా మంచి పేరును సంపాదించుకున్నాడు. అందుకు దగ్గర ఖర్చు కూడా పెట్టుకున్నాడు అది వేరే విషయం... ఎలాగైనా పార్టీ నన్ను గుర్తిస్తుంది ప్రజలకు సేవ చేసుకునే అవకాశం దక్కుతుంది అని ఆశపడ్డ ఆ ఆశలు గల్లంతయిపోయాయి.. వ్యవస్థలో మార్పు తీసుకురావాలి అంటే రాజకీయంగా అది అమలు చేయడం సులువు అవుతుంది అని అనుకున్న దైద రవీందర్ ఆశలకు గండిపడ్డాయి.. రాజకీయం అంటే నిజాయితీగా పని చేస్తే ఎవరికీ గుర్తింపు తొందరగా దక్కదు అని మరొకసారి దైద రవీందర్ జీవితంలో స్పష్టమైనట్టుగా కనిపిస్తోంది... ఇంతకీ కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గంలో అధికారంలో ఉన్న ఆ పెద్దాయన ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు అన్నట్టుగానే పనులు మంద కొండి గానే కొనసాగుతున్నాయని ఆ నోట ఈ నోట వినిపిస్తున్న మాట... సాక్షాత్తు ఎమ్మెల్యే అయినా సరే ఖచ్చితంగా పెద్దాయన మాట ఇవ్వకపోతే ఏం మాట్లాడకుండా కూర్చోవాల్సిందే... అలాంటిది పార్టీ సీనియర్ లీడర్ గా ఉంటూ సామాజిక వర్గానికి చెందిన దైద రవీందర్ ప్రజల్లో అందరి నోటా రవన్న అని పిలిపించుకున్న అధిష్టానం మాత్రం తనని గుర్తించలేకపోయింది...

మార్పు కోసమే రాజకీయంలోకి వచ్చా కానీ ఆ మార్పు సాధించడానికి ప్రజలు నన్ను గుర్తించిన పార్టీ నన్ను గుర్తించలేదని అనుకుంటున్నాడో ఏమో తెలియదు గానీ మార్పు వ్యవస్థలో రాకపోయినా తనలోనైనా మార్పు వస్తుందేమో అలా వస్తే ప్రజల్లో ఉంటాడా లేదా తన వ్యాపకంలో మునిగిపోతాడా అని ఆయన అభిమానులు తికమక పడుతున్నారు. దైద రవీందర్ అంటే ప్రతి సామాన్య పేద బడుగు బలహీన వర్గాలకు తోబుట్టువు అన్న మాదిరిగా ఆయా సేవా కార్యక్రమాలు ఆర్థిక సహాయ సహకారాలు ఎంత చేసినా రాజకీయంలో నిలదొక్కుకోవాలంటే అన్నింటితో పాటు ఆ గడుసు, లక్ కూడా ఉండాలనేది ఇయాల్టీకైనా దైద రవీందర్ కు తెలిసి వస్తుందో లేదో ఆయనకే తెలియాలి... తానేం తప్పు చేయలేదు అలాగని ప్రజలకు ఎలాంటి లోటు చేయలేదు తనకున్న పరిధిలో తనకున్న దానిలోనే ప్రజలకు ఎంతో కొంత సేవ చేస్తూ నిత్యం ప్రజల మధ్యనే ఉంటున్నాడు. ఇప్పటికే కాదు ఎప్పటికైనా పార్టీ నన్ను గుర్తిస్తుంది అన్న ఆశతో దైద రవీందర్ రాజకీయ జీవితం ఎదురుచూస్తోంది... దీనికి సమాధానం కాలమే నిర్ణయిస్తుంది..

సేవ చేయాలనే ఆశ ఉంటే సరిపోదు అందుకు తగ్గ పార్టీ సహాయ సహకారాలు కూడా ఉండాలి వాటితో పాటు ఆర్థికంగా నిలదొక్కుపోవాలి ఎంతైనా ఖర్చు చేయాలి అనేది పూర్తిగా తెలిసినప్పటికీ అన్నిటికి మించి లక్కు అనేది ఉండాలి. అనేది ఇప్పటికైనా దైద రవీందర్ కు తెలిసి వస్తుందో లేదో చూడాలి... నిరాశ చెందక, విశ్రమించక రాజకీయ జీవన చిత్రంలో ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఓడిన గెలిచినట్టుగానే భావిస్తూ గెలిచిన ఓడినట్టుగానే సేవ చేస్తూ పార్టీని నమ్ముకుని మరికొంత కాలం నిజాయితీగా పనిచేస్తే ఖచ్చితంగా పార్టీ గుర్తిస్తుంది అనేది ఆయన వీరాభిమానుల మాట.. మరి దైద రవీందర్ కాంగ్రెస్ సీనియర్ లీడర్ గా ఆయన అభిమానుల మాటను నిలబెట్టుకుంటాడ? రానున్న రోజుల్లో మరి కండువాలు ఏదైనా మారుస్తాడ? ఆయన రాజకీయ జీవితం ఆయన చేతుల్లోనే ఉంది...



## శబరిమలై దర్శన ప్రదాత

- ఆలయం వద్ద అయ్యప్ప మండపాన్ని ఏర్పాటు
- యేటా పలువురికి అయ్యప్ప మాలధారణ
- ఖర్చులు భరించి శబరిమలైకు తీసుకెళ్తున్న గురుస్వామి
- మార్పు తెచ్చేందుకే అంటున్న దొంతిరి నర్సింహారెడ్డి

**జయభేరి, సుభాష్ నగర్:**


దుర్వ్యసనాల బారిన పడిన వారిని సన్మార్గంలో పెట్టేందుకు ఆయన నడుం బిగించారు. ప్రతి సంవత్సరం 12 మందిని ఎంపిక చేసుకుని తన సొంత ఖర్చులతో అయ్యప్ప మాల వేయించడమే కాకుండా శబరి యాత్ర ముగిసేంత వరకు వారి ఖర్చులన్నీ తానే భరిస్తారు. అయ్యప్ప మాలధారులకు 41 రోజుల పాటు పదుల సంఖ్యలో భిక్ష పెడుతూ మన్ననలు పొందుతున్నారు. సుభాష్ నగర్ డివిజన్ నర్సింహ బస్తీకి చెందిన దొంతిరి నర్సింహారెడ్డి (గురు స్వామి) ఆయన పదకొండేళ్లుగా అయ్యప్ప మాల వేస్తున్నారు.

చెడు వ్యసనాలకు అలవాటుపడిన వారిని గుర్తించి మాల వేయించి వారిలో మార్పు తెస్తున్నారు. ఈ ఏడాది 13 మందికి అయ్యప్ప మాల వేయించారు. వీరందరికి బుధవారం సూరారం కాలనీ ఏకలవ్యనగర్ పోచమ్మ అయ్యప్ప మండపాన్ని ఏర్పాటు చేశారు. 13 మంది స్వాములే కాకుండా ప్రతిరోజు 200 మంది స్వాములకు భిక్ష పెడుతున్నారు. ఈ భిక్ష నవంబర్ 25 వరకు కొనసాగనుంది. అయ్యప్ప మాలధారులకు భిక్ష ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు ఉంటుందని, భిక్ష కోరే స్వాములు 9010614048 నంబర్ ను సంప్రదించాలని దొంతిరి నర్సింహారెడ్డి తెలిపారు.

## తగ్గనున్న పెట్రోల్, డీజిల్

- పెట్రోల్ పై రూ. 5, డీజిల్ పై రూ.3

**జయభేరి, న్యూఢిల్లీ అక్టోబరు 30:**



పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ మరోసారి సామాన్యులకు భారీ ఆశలు కల్పించారు. రానున్న రోజుల్లో పెట్రోల్ ధర రూ.5 వరకు తగ్గే అవకాశం ఉంది. అలాగే దేశంలో డీజిల్ ధర రూ.2 తగ్గుతుంది. ఈ విషయాన్ని స్వయంగా పెట్రోలియం మంత్రి తన ఎక్స్ హ్యాండిల్ ద్వారా తెలియజేశారు. చివరిసారిగా మార్చినెలలో పెట్రోల్,డీజిల్ ధరల్లో రూ.2 తగ్గింపు కనిపించింది. అయితే, ప్రస్తుతం ముడి చమురు ధర బ్యారెల్‌కు 71 డాలర్లుగా ఉంది. పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపుకు సంబంధించి హర్దీప్ సింగ్ పూరి ఎలాంటి సూచనలు ఇచ్చారో తెలుసుకుందాం. ధన్‌తేరస్ శుభ సందర్భంగా పెట్రోలు పంపు డీలర్లకు చమురు కంపెనీలు అందించిన భారీ బహుమతికి హృదయపూర్వక స్వాగతం అని హర్దీప్ సింగ్ పూరి తన ఎక్స్ హ్యాండిల్‌లో తెలిపారు. ఏడేళ్లుగా ఉన్న డిమాండ్ నెరవేరింది. సుదూర ప్రాంతాలలో (చమురు మార్కెటింగ్ కంపెనీల పెట్రోల్, డీజిల్ డిపోలకు దూరంగా) ఉన్న వినియోగదారులకు ప్రయోజనం చేకూర్చేలా అంతర్రాష్ట్ర సరుకు రవాణాను హేతుబద్ధీకరించడానికి చమురు కంపెనీలు కూడా ఒక ప్రధాన నిర్ణయం తీసుకున్నాయి.ఒడిశాలోని మల్కన్‌గిరిలోని కూనన్‌పల్లి,కలిమెలలో పెట్రోల్‌పై రూ.4.69,రూ.4.55,డీజిల్‌పై రూ.4.45, రూ.లు తగ్గిస్తున్నట్లు హర్‌దీప్‌సింగ్ పూరి తన ఎక్స్ హ్యాండిల్‌పై ఉదాహరణలతో సమాచారం అందించారు. అదేవిధంగా ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మాలో పెట్రోల్ ధర రూ.2.09 తగ్గగా, డీజిల్ ధర రూ.2.02 తగ్గనుంది.డీలర్ కమీషన్ పెంపు వల్ల ఇంధన ధరలను పెంచకుండా ప్రతిరోజూ దేశవ్యాప్తంగా ఉన్న మా ఇంధన రిటైల్ అవుట్‌లెట్‌లను సందర్శించే సుమారు 7 కోట్ల మంది పౌరులకు మెరుగైన సేవలు అందించబడతాయి. గత 7 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ డిమాండ్‌ను నెరవేర్చడం వల్ల దేశవ్యాప్తంగా 83,000 పెట్రోల్ పంపుల్లో పనిచేస్తున్న పెట్రోల్ పంప్ డీలర్లు,సుమారు 10 లక్షల మంది ఉద్యోగుల జీవితాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.సరుకు రవాణాలో హేతుబద్ధీకరణ కారణంగా, బీజాపూర్ నుండి ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా వరకు అరడజను నగరాల్లో పెట్రోల్ ధర రూ. 2.09 నుండి రూ. 2.70 వరకు తగ్గుతుంది. డీజిల్ ధర రూ. 2.02 నుండి రూ. 2.60 తగ్గుతుంది.అరుణాచల్ ప్రదేశ్ లోని లుమ్లా, టుటింగ్, తవాంగ్, జాంగ్, అనిని, హవాయిలలో పెట్రోల్ ధర వరుసగా రూ.3.96, రూ.3.47, రూ.3.72, రూ.3.47,రూ.3.02,రూ.2.48 తగ్గుతుంది.డీజిల్ ధర రూ.3.12, రూ.3.04, రూ.2.89, రూ.2.65, రూ.2.63, రూ.2.15 తగ్గుతుంది. మరోవైపు హిమాచల్ ప్రదేశ్‌లోని కాజాలో పెట్రోల్‌పై రూ.3.59, డీజిల్‌పై రూ.3.13 తగ్గింది. ఉత్తరాఖండ్‌లోని బద్రీనాథ్ ధామ్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ.3.83, డీజిల్ ధర రూ.3.27 తగ్గనుంది. మిజోరంలోని మూడు ప్రాంతాల్లో పెట్రోల్ ధర రూ. 2.73, డీజిల్ రూ. 2.38 తగ్గుతుంది. ఒడిశాలోని 9 ప్రాంతాల్లో పెట్రోల్‌పై రూ.4.69, డీజిల్‌పై రూ.4.45 తగ్గింది. వీటితో పాటు మరో నాలుగైదు రోజుల్లో మిగతా రాష్ట్రాల్లో కూడా పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా తగ్గుతాయని మంత్రి వ్యాఖ్యల ద్వారా అర్థం అవుతుంది.

# చేరిపితే చెరగదు కెసిఆర్ చరిత్ర

- తెలంగాణ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన పేరు కెసిఆర్
- గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

**జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 30 :**



ప్రాణ త్యాగానికి సిద్ధపడి తెలంగాణ సాధించిన కెసిఆర్ గారి పేరును తెలంగాణ చరిత్రలో సువర్ణఅక్షరాలతో ప్రజలు లిఖించారని, కెసిఆర్ పేరును చెరిపివేయడం ఎవరి తరం కాదని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. నిన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆయన అవివేకానికి నిదర్శనం అని అన్నారు. దశాబ్దాల ప్రజల ఆకాంక్షను నేరవేర్చి ప్రజలకు తెలంగాణ రాష్ట్రాన్ని అందించిన కెసిఆర్ గారికి ప్రజలు పాలనావకాశం అందిస్తే దక్షతతో పది సంవత్సరాలు పాలన అందించిన కెసిఆర్ తెలంగాణ ప్రజల హృదయాల్లో చెరగని ముద్రను వేసుకున్నారని అన్నారు. కెసిఆర్ తెలంగాణ ఉద్యమంలో అనేక సందర్భాల్లో ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పదవులను తృణ ప్రాయంగా వదిలి ఉద్యమాన్ని నిర్మించిన గొప్ప నాయకుడని అదే సందర్భంలో రేవంత్ రెడ్డి సమైక్యవాద నాయకులకు అడుగులకు మడుగులు ఒత్తుతున్నాడని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం నిలదొక్కుకునే విధంగా బలమైన పునాదిని కెసిఆర్ ఈ రాష్ట్రంలో వేశారని అన్నారు. ఆకలి చావులకు, ఆత్మహత్యలకు నిలయంగా ఉన్న తెలంగాణ ప్రాంతాన్ని ఆకుపచ్చగా మార్చి భారత దేశానికి ధాన్యాగారంగా మార్చిన ఘనత కెసిఆర్ గారిదన్నారు. కరెంట్ కోతలతో అల్లాడిన ఈ రాష్ట్రాన్ని 24గంటలు కరెంట్ ఇచ్చే వెలుగుల ప్రదేశంగా మార్చింది కెసిఆర్ కాదా అని ప్రశ్నించారు. అద్భుతమైన పరిపాలనా దక్షతతో దేశంలోనే అనేక విభాగాల్లో అవార్డులు పొందే రాష్ట్రంగా తీర్చిదిద్దిన మాట వాస్తవం కాదా ఇలా చెప్పుకుంటూ పోతే అనేక రంగాల్లో కెసిఆర్ ఆనవాళ్లు అడుగడుగునా తెలంగాణ లో కనిపిస్తాయని వాటిని చెరిపివేయడం రేవంత్ రెడ్డి కి కాదుకదా ఎవ్వరికీ సాధ్యం కాదన్నారు. అసలు కెసిఆర్ లేకుంటే తెలంగాణ రాష్ట్రమే లేదని రాష్ట్రం లేకుండా రేవంత్ రెడ్డి ఇంకో పది జన్మలెత్తినా ముఖ్యమంత్రి కాలేక పోయేవారని అన్నారు.తెలంగాణ చరిత్రను తోవ్వితే ప్రజల హృదయాల్లో ఆకాశం అంత ఎత్తులో కెసిఆర్ ఉంటే తెలంగాణ ప్రజల ఆకాంక్షకు వ్యతిరేకంగా ఉద్యమకారుల మీదికే రైఫిల్ పట్టుకొని తిరిగిన రేవంత్ రెడ్డి ఉద్యమ ద్రోహిగా మిగిలిపోయారని అన్నారు. ప్రజలు పాలించే అవకాశం ఇచ్చింది బాగా పనిచేస్తా అని నువ్వు ఇచ్చిన మోసపూరిత హామీలను నమ్మి తప్ప నీ మీద ప్రేమతో కాదనే విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తు పెట్టుకోవాలని సంవత్సరం తిరగకుండానే తెలంగాణ ప్రజల్లో రేవంత్ రెడ్డి మోసాలాన్ని తెలిపోతున్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి లాంటి వాళ్ళు ఎంతమంది ప్రయత్నించినా కెసిఆర్ ఆనవాళ్ళను,పేరును, చరిత్రను చేరిపివేయాలేరని కెసిఆర్ ఆత్మ తెలంగాణ అని కెసిఆర్ అంటే తెలంగాణ ప్రజలకు ప్రాణామనే సత్యాన్ని రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని వాటిని ఎవ్వరు వేరు చేయలేరని అన్నారు.



## ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు .దీపావళి వేడుకల్లో ప్రమాదాలు జరగకుండా అందరూ అప్రమత్తంగా పండుగ జరుపుకోవాలి. టపాసులు కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అధికారులు కూడా అప్రమత్తంగా ఉండి ప్రమాదాలు జరగకుండా నివారించాలి అని ఆయన అన్నారు.

## అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

- రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ప్రతాప్ రెడ్డి



**జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 30 :**

తెలంగాణ ప్రజలకు మరియు గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రతాప్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అధికారంలోకి రాకముందు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎటు చూసినా ధర్నాలతో రాస్తారోకోలతో ప్రజలు రేవంత్ రెడ్డి పై మండిపడుతున్నారని వారు తెలిపారు. దేశ చరిత్రలో పోలీస్ డిపార్ట్మెంట్ రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేసిన దాఖలాలు లేవున్నారు. పది నెలల వ్యవధిలోనే అన్ని డిపార్ట్మెంట్లు ధర్నాలు రాస్తారోకోలు చేయడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తప్పులను ఎండగడుతున్న మాజీ మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్ ను ఎదుర్కొనే దమ్ము లేకనే రాజకీయ లబ్ధి పొందాలని రేవంత్ రెడ్డి చూస్తున్నారని వారికి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.


# హాస్పిటల్ జనని.. ఇదేమి..!?


- పిల్లల ప్రాణాలతో చెలగటమా....
- బాధ్యత ఉండక్కర్ల..!?
- చిన్నపిల్లల ఆరోగ్యంతో చెలగాటమా...!?
- అడిగితే తలతిక్క సమాధానాల..!?
- ఎక్స్పైర్ డేట్ తో ఉన్న కోర్లీస్ -పి 2023 తో ముగిసిన సిరప్ విలువ 82 రూపాయలు, కానీ ప్రైవేట్ హాస్పిటల్ కదా 92 రూపాయలకు బిల్లులో ఎక్స్పైర్ డేట్ 2025 అని వ్రాసారు




**జయభేరి, తుర్కపల్లి :**

ఇది ఒక మధ్య తరగతి తల్లిదండ్రులకు జరిగిన యదార్థ గాధ... భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం తుర్కపల్లి వాస్తవ్యులు తమ కుమారుడైన ఒక సంవత్సరంలోపు ఉన్న తమ బాబు జలుబుతో ఉండగా వైద్యం కోసం నగరం మున్సిపల్ పరిధిలోని జనని హాస్పిటల్ లో తన ఆరోగ్యం చూపిచ్చుకుందామని తీసుకొచ్చారు. జననీ హాస్పిటల్ అంటే ప్రైవేటు హాస్పిటల్ కదా మంచిగా చూస్తారు అనుకున్న తల్లిదండ్రులకు నిరాశ మిగిలింది.. ఇక వైద్యంలో భాగంగా ఎక్స్పైర్ డేట్ తో ఉన్న మందులను శిరస్సును చిన్నపిల్లలకు ఇచ్చి జనని హాస్పటల్ సిబ్బంది ప్రాణాలతో చెలగడం ఆడుతున్నారు..!? పైగా బాబుకు ఏం కాలేదు కదా ఒకవేళ అయితే మేము చూసుకుంటాం కదా అంటూ తల తిక్క సమాధానాలు ఇస్తున్నారు.. మరిచే సమాధానాలను బట్టి ఈ ఎక్స్పైర్ డేట్ తో ఉన్న కోర్లీస్ పి 10. 2023 తో ముగిసిన సిరప్ విలువ 82 రూపాయలు, కానీ ప్రైవేట్ హాస్పిటల్ కదా 92 రూపాయలకు బిల్లు ఈ ఎక్స్పైర్ డేట్ 2025 అని వ్రాసారు... చిన్నపిల్లల ఆరోగ్యంతో వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్న జనని హాస్పిటల్ బాధ్యత రహితంగా ప్రవర్తిస్తున్న అక్కడి డాక్టర్స్ పై డిఎంహెచ్వో ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి.. దీనిపై ప్రశ్నించిన మీడియా పైన జనాల పైన తిరగబడుతూ ఏం కాదులే అంతా మేము చూసుకుంటాం అంటూ మొండి వైఖరిని చూపించడం ఇప్పుడు సర్వత్ర విమర్శలకు దారితీస్తోంది.. ఇక ఈ నిర్వాకంపై నాగారం మున్సిపల్ పరిధిలోని జనని హాస్పిటల్ పై మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్య ఆరోగ్య సంబంధిత అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు ఎవరికి తెలియదు... దీనిపై స్థానిక ప్రజలు ఆగ్రహ జ్వాలలు సంధిస్తున్నారు... ఇప్పటికైనా జననీ హాస్పిటల్ పై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు... జనని ఈ కర్మ మాకు ఏమీ అంటూ జనాలు హుసూరు మంటున్నారు. బాబుకు ఏం కాలేదు కానీ ఏమన్నా అయితే ఎవరు బాధ్యత అంటూ తల్లిదండ్రులు గుండెను రాయి చేసుకుని దేవుడా అంటూ అక్కడినుంచి తిరిగి వెళ్ళిపోయారు..






TAX INVOICE
DIYA MEDICALS
#3-43/5, Inside Janani Hospital, Nagaram, Keesara, Medchal, Hyderabad, Telangana - 500083
Contact 7013968176, naveenkred@gmail.com
GSTIN 36ABPPL8058F1Z8
Drug Lic TS/MDL/2019-52421
Invoice/118023 28-Oct-2024
Patient Vidya Charan
Address -
Contact 9951556444 POS 36 - Telangana
Doctor Dr. VENKAT LOKADAS (OSM), DCH, DNB (PEDS)
To Pay Rs 586.0

## అనుమతులున్న కంపెనీ విత్తనాలు మందులు అమ్మాలి

- జిల్లా వ్యవసాయ అధికారి రాధిక

**జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 30 :**



ప్రభుత్వ పరంగా గుర్తింపు పొందిన కంపెనీలకు చెందిన విత్తనాలు, పురుగుల మందులను మాత్రమే డీలర్లు విక్రయించాలని జిల్లా వ్యవసాయ అధికారిని రాధిక తెలిపారు. బాధ్యతలు చేపట్టిన తర్వాత బుధవారం మొదటిసారిగా గజ్వేల్ కు వచ్చిన సందర్భంగా డీఏవో రాధికను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డీఏఓ రాధిక మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు ఉన్న కంపెనీల విత్తనాలు పురుగుల మందులను మాత్రమే డీలర్లు విక్రయించాలని, విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి విత్తన, ఫర్టిలైజర్ డీలర్ లైసెన్స్ ను గడువులోగా రెన్యువల్ చేసుకోవాలని, లేనిపక్షంలో దుకాణాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, పురుగుల మందులను విక్రయించి వ్యవసాయ అభివృద్ధికి సహకరించాలన్నారు. డీలర్లకు ఎలాంటి సమస్యలు ఉన్న సంప్రదించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ బాబు నాయక్, ఏవో నాగరాజు, విత్తన డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు గోలి సంతోష్ గుప్త, డీలర్లు అయ్యప్ప శ్రీనివాస్, ఆరోగ్య రెడ్డి, కాంతారావు, రజనీకాంత్, వేణు,తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాన కార్యక్రమం ఏర్పాటు

**జయభేరి, హైదరాబాద్ :**

అసద్ అన్వార్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, టీఎన్జీయూస్ కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో ఎప్పటిలాగే మెహదీ నవాబ్ జంగ్ క్యాన్సర్ ఆస్పత్రిలో 600 రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర సంఘ అధ్యక్షులు పెద్దలు మారం జగదీశ్వర్, కేంద్ర సంఘ అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకట్, సిటీ అధ్యక్షులు కే.శ్రీకాంత్, కేంద్ర సంఘ సభ్యులు బొలిగిద్ద శంకర్, హైదరాబాద్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కే.ఆర్.రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు కుర్రాడి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి ఖాలేద్ అహ్మద్, పిఆర్ఓ మహమ్మద్ వహీద్, ఆసుపత్రి అధ్యక్షులు బి.శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ మీడియాతో మారం జగదీశ్వర్ మాట్లాడుతూ.. మనిషికి ఎంత డబ్బు ఉన్నా తిండి లేకుండా ఉండలేడని మరి ముఖ్యంగా మహమ్మారి క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స కొరకు దూర ప్రాంతాల నుంచి వస్తున్న నిరుపేద సహాయకులకు కీర్తిశేషులు తల్లిదండ్రుల పేరు మీద అన్నదాన కార్యక్రమం, అతి విలువైనది, మహోత్తరమైన కార్యక్రమముగా భావిస్తున్నానని తెలిపారు. ఇంత చక్కటి కార్యక్రమం నిర్వహిస్తున్న అసద్ అన్వార్ మెమోరియల్ ట్రస్ట్ సభ్యులకి శిరసు వంచి ధన్యవాదాలు తెలిపారు.

## కొత్తగూడెం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అవినీతి తిమింగలాలు



**జయభేరి, భద్రాద్రి కొత్తగూడెం :**

భద్రాద్రి కొత్తగూడెం పాల్వంచలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో మూడు లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా చిక్కిన అకౌంట్స్ ఆఫీసర్ సయ్యద్ ఖలీలుల్లా, జూనియర్ అసిస్టెంట్ సుధాకర్. యారో ఔట్సోర్సింగ్ ఏజెన్సీ నుండి మూడు లక్షలు డిమాండ్ చేసి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు.

## కేసీఆర్ ను కలిసిన బాల్ రెడ్డి



**జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 30 :**

దీపావళి పండగ సందర్భంగా కెసిఆర్ ను కలిసి ఆశీస్సులు పొందినట్లు మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు బాల్ రెడ్డి తెలిపారు.మాజీ సీఎం,గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ ను బుధవారం వర్గల్ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు కడపల బాల్ రెడ్డి ఎర్రవల్లిలోని ఫాంహౌజ్ లో మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కెసిఆర్ ను ఆయన సత్కరించగా, అనంతరం బాల్ రెడ్డికి శాలువా కప్పారు.

## దేవాలయ భూములను కాపాడండి..!

ఆలయ భూమి కాపాడాలంటూ గ్రామస్తుల నిరసన




**జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 30 :**

గజ్వేల్ మండలం గుండన్న పల్లి గ్రామస్తులు గ్రామానికి చెందిన నల్ల పోచమ్మ ఆలయ భూమిని కాపాడాలని బుధవారం ఆందోళన చేపట్టారు. గ్రామానికి చెందిన తిరుపతమ్మ తన భూమిలోని కొంత భాగాన్ని నల్ల పోచమ్మ ఆలయానికి విరాళంగా ఇచ్చిందని దశాబ్దాలుగా తిరుపతమ్మ వంశస్థుల నిర్ణయం మేరకు నల్ల పోచమ్మ గ్రామ దేవతను అదే భూమిలోని ఉడుగు చెట్టు కింద ఏర్పాటు చేసి పూజలు చేస్తూ ప్రతి ఏటా మొక్కులు చెల్లించుకుంటున్నామన్నారు. ఇటీవల కొందరు దళారులు తిరుపతమ్మ భూమిని విక్రయింపజేశారని, నల్ల పోచమ్మ ఆలయ భూమి కూడా తిరుపతమ్మ విక్రయించిందంటూ దళారులు గ్రామస్తులను ఇబ్బంది పెడుతున్నారన్నారు అని దేవాలయ భూమిని కాపాడాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

## సాగర్ క్రస్ట్ గేట్ల మూసివేత

**జయభేరి, నల్గొండ:**

నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రస్ట్ గేట్లను అధికారులు మూసివేసారు. శ్రీశైలం జలాశయం నుంచి ఇన్ ఫ్లో తగ్గింది. ప్రస్తుత ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో: 50,149 క్యూసెక్కులు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు. ప్రస్తుత నీటిమట్టం 589.90 అడుగులు. పూర్తి స్థాయి నీటి నిల్వ : 312.0450 టీఎంసీలు. ప్రస్తుత నీటి నిల్వ : 311.7462 టీఎంసీలు. విద్యుత్ ఉత్పత్తి కోసం 29,791 క్యూసెక్కుల నీటి విడుదల చేసారు.



## పత్తి మార్కెట్ అందుబాటులోకి తెస్తాం

- మార్కెట్ ను త్వరలోనే రైతులకు అందుబాటులోకి తెస్తాం
- త్వరలోనే...సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తాం

**జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 30 :**

గజ్వేల్ పట్టణ శివారులోని పత్తి మార్కెట్ ను బుధవారం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మార్కెట్ సెక్రటరీ జాన్ వెస్లీ, డైరెక్టర్లు కర్ణాకర్ రెడ్డి, నర్సింహరెడ్డి, డాక్టర్ వహీద్, మహంకాళి శ్రీనివాస్ గుప్త, యాదయ్య, శ్రీనివాస్ గౌడ్, రామా గౌడ్, సూపర్వైజర్ మహిపాల్ లతో కూడిన బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఎంతో విలువైన మార్కెట్ స్థలం అన్యాక్రాంతం కాకుండా ప్రహరిగోడ నిర్మాణం లేదా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి భూమిని కాపాడాలని నిర్ణయించారు. ఆయితే త్వరలోనే ఈ పనులు పూర్తి చేసి వినియోగంలోకి తెస్తే సమస్యలు ఉండవని వారు తెలిపారు. అలాగే రైతులు పండించిన పత్తిని త్వరలోనే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కొనుగోలు ప్రారంభిస్తామని, వరి ధాన్యం కొనుగోలుకు అవసరమైన ప్రతిచోట ఐకెపి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. దీనిని దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో దళారులు, ఏజెంట్లను నమ్మి మోసపోవద్దని పేర్కొన్నారు. అన్నదాతల సంక్షేమానికి మార్కెట్ పాలక మండలి కట్టుబడి పనిచేస్తుందని, ఎక్కడ అన్యాయం జరిగిన రైతులు తమ దృష్టికి తేవాలని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాలకు భిన్నంగా రైతులు పండించిన ప్రతి పంటను వివిధ కార్పొరేషన్ల ద్వారా సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వివరించారు.

## నూతన ఆర్డీవో గా పీవీఎల్ చంద్రకళ



**జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 30 :**

గజ్వేల్ ఆర్డీఓగా పీవీఎల్ చంద్రకళ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో గజ్వేల్ లో ఆర్డీవోగా పని చేసిన బన్సీలాల్ నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ ఆర్డీవోగా బదిలీపై వెళ్లగా. హైదరాబాద్ లో పబ్లికేషన్ అండ్ ఎడ్యుకేషన్ విభాగంలో విధులు నిర్వహించిన వీవీఎల్ చంద్రకళ గజ్వేల్ ఆర్డీఓగా బదిలీ అయ్యారు. గజ్వేల్ ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. గజ్వేల్ డివిజన్ లో రెవెన్యూ శాఖపరమైన సమస్యలను వెంట వెంటనే పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

## ఈ నిర్ణయం ప్రజలకు ఊరట



**జయభేరి, ఉప్పల్ :**

తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి హైటెన్షన్ వర్గాలకు కరెంట్ చార్జీలను హేతుబద్ధీకరించడంతో పాటు, వివిధ వర్గాలకు కనెక్షన్లపై వేసే ఫిక్సిడ్ ఛార్జీలను పెంచాలని.. విద్యుత్ పంపిణీ సంస్థలు చేసిన ప్రతిపాదనలను TGERC తిరస్కరించింది. ఈ నిర్ణయం వివిధ వర్గాల ప్రజలకు ఊరటనిచ్చే నిర్ణయం, ఇది BRS పార్టీ విజయం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మల్లాపూర్ వార్డ్ కార్యాలయం వద్ద సంబరాల్లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**జయభేరి, ఉప్పల్ :**

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మర్రిగూడలో 20 లక్షల రూపాయలతో స్మశాన వాటికలో బర్నింగ్ ఫ్లాట్ ఫార్మ్, స్నానపు గదులు, బాత్ రూమ్ ల నిర్మాణ కార్యక్రమనికి మరియు ఓల్డ్ మల్లాపూర్ లోని పిట్టల బస్తీలో 5.4 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో GHMC DE రూపా, AE శ్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్, స్థానిక నాయకులు, కాలనీ వాసులు సంజీవరెడ్డి, కుంటి కృష్ణ, చిగుళ్ల శ్రీనివాస్, నెమలి రవి, వాసుగౌడ్, అంజిరెడ్డి, దయాకర్ రెడ్డి, బుసని రఘు, రాఘవరెడ్డి, నాగరాజు, ఉస్మాన్, ఐలయ్య, నర్సింగ్, శేఖర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**జయభేరి, మెదక్:**

అల్లాదుర్గం వద్ద జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. ఓవర్ స్పీడ్ తో లారీని వెనుక నుంచి బైకు ఢీ కొట్టింది. ఘటలో మహిళ స్పాట్ డెడ్ కాగా .మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి.

# చెడుపై మంచి సాధించిన విజయం



- అమావాస్య నాడు పున్నమిని తలపించే రేయి.. దీపావళి
- దీపావళి అంటే తర్వాత గుర్తుకు వచ్చేది సదర్

**జయభేరి, హైదరాబాద్ :**

దీపం జ్యోతి స్వరూపం. అదే పరబ్రహ్మం, చీకటిని పారద్రోలి చెడుపై మంచి విజయానికి ప్రతీక. ఆ జ్యోతి మనలోని అజ్ఞానాన్ని రూపుమాపుతుంది. దీపావళి పండుగ పరామర్థమిదే..

అమావాస్య నాడు పున్నమిని తలపించే రేయి.. దీపావళి. వర్గ, వయో భేదాలు లేకుండా అందరూ కలిసి ఆనందంగా జరుపుకునే పండుగ. అది నవ్యకాంతుల నేత్రావళి. దివ్య జ్యోతుల దీపావళి. దీపావళి రోజే శ్రీరామచంద్రుడు రావణాసురుడిని సంహరించాడు. నరకాసురుడిని సత్యభామాదేవి హతమార్చింది కూడా దీపావళి రోజే. చెడుపై మంచి సాధించిన విజయాన్ని సర్వజనులు సంబరంగా జరుపుకుందాం.

**దీపావళి రోజున మహాలక్ష్మీ పూజా వైశిష్ట్యం**

భారతీయ సంస్కృతికి అద్దం పట్టే పర్వదినాల్లో... అత్యంత వైభవంగా జరుపుకునే పండుగ దీపావళి. ఆశ్వీయుజ మాస బహుళ చతుర్దశి నాడు నరక చతుర్దశిగాను, అమావాస్యను దీపావళిగా ఘనంగా జరుపుకుంటున్నారు. నరకాసురుడు అనే రాక్షసుడి నుంచి దేవతలకు విముక్తి లభించిన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.. దీపావళి రోజున దీపాలంకరణలు చేసి బాణసంచా కాల్చడం ఆనవాయితీ. జ్యోతిని పరబ్రహ్మ స్వరూపంగా మనోవికాసానికి, ఆనందానికి, సద్గుణ సంపత్తికి నిదర్శనంగా భావిస్తారు. అందుకే దీపావళి రోజున మహాలక్ష్మీ పూజ చేసి గృహాల్లో దీపాలను అలంకరించుకుంటారు.

**దీపావళి పర్వదిన విశిష్టత.. అంతరార్థం ఏంటి అంటే..**

ఆశ్వయుజం అనగా గుఱ్ఱముల పూనిక. గుఱ్ఱములు అనగా మన ఇంద్రియాలు. ఆ గుఱ్ఱాలను మనస్సు అనే పగ్గాలతో కట్టి శరీర రథాన్ని పరమాత్మ వైపు పయనింప చేయాలి. ఈ ప్రయాణంలో చీకటిని సుదర్శనంతో అనగా చక్కటి జ్ఞానంతో తొలగించడం నరకాసురుని వధ. అజ్ఞానం, చెడు, దు:ఖం తొలగితే ప్రసరించే వెలుగురేఖలే, ప్రతీ గుమ్మంలో వెలిగే దివ్వెలు అవే ప్రతీ హృదయంలోని మంగళహారతులు, అదే దీపావళి.

అమావాస్యనాడు దీపావళి కానీ, ఆనాటి రాత్రి శతకోటి పున్నముల సమాహారం. ప్రతీ ఇంటి ముంగిలిలో దీపాల వెలుగులే. ఆరోజు రాత్రి జాగరణతో లక్ష్మీనారాయణులను శక్తిమేరకు విభవానుగుణంగా ఆరాధన చేసి మంగళవాయిద్యాలు మోగించాలి. ఈనాడు టపాసులు కాల్చడం ఆనవాయితీగా మారింది. ధ్వనితో నిశబ్దాన్ని, వెలుగుతో చీకటిని, హారతితో అభిరతిని తొలగించుకొని జ్ఞానప్రసూనాలను వెదజల్లుతూ ఊరూవాడా అంతటా దీపాలను వెలిగించి మధుర పదార్థాలను పంచుకోవడం ఆనవాయితీ. మధురం అనగా 'జ్ఞానమే'నని జ్ఞానం ఉన్నచోట చేదు ఉండదని లోకానికి చాటిచెప్పే పండుగ దీపావళి.

నరకాసురిడి సంహారంతో జనాల్లో, జగాల్లో వెలుగు నిండింది. మనస్సులో నిండిన వెలుగు దీపాల రూపంలో బయట ప్రసరించింది. లోకాన్ని పీడించే వారు నశిస్తే ఆనందమే కావున ఒక్కొక్కరి సంతోషం ఒక్కొక్క దీపం, అందరి సంతోషమే దీపావళి. మన ఇంటి ముంగిలిలో ఎన్ని దీపాలు వెలిగిస్తామో అన్ని మధుర పదార్థాలు పదిమందికి పంచాలని పూర్వాచారం. తీపి నాలుకకే కాక మనస్సుకు అంది అది బుద్ధి దాకా చేరాలి. తీయని మనస్సును మించిన దీపం లేదు. పదిమందికి జ్ఞానాన్ని పంచే బుద్ధే అఖండజ్యోతి. ఇదే అమావాస్యనాడు అఖండజ్యోతిలోని అంతరార్థం.



దీపావళి రోజున మహాలక్ష్మీ పూజను జరుపుకోవడాని ఓ విశిష్టత ఉంది. అదేమిటో తెలుసా? పూర్వం దుర్వాస మహర్షి ఒకసారి దేవేంద్రుడైన ఇంద్రుని ఆతిథ్యానికి పరవశించి, ఒక మహిమాన్వితమైన హారాన్ని ఇంద్రునికి ప్రసాదించాడు. ఇంద్రుడు దానిని తిరస్కరించే రీతిలో, తన వద్ద నున్న ఐరావతమైన ఏనుగు మెడలో వేయగా... అది ఆ హారాన్ని కాలితో తొక్కి వేస్తుంది. దానిని చూసిన దుర్వాస మహర్షి కోపగ్రస్థుడై దేవేంద్రునిని సర్వసంపదలు కోల్పోదువుగాక అని శపిస్తాడు. దుర్వాస మహర్షి శాపానికి గురైన ఇంద్రుడు రాజ్యం, సంపదలు పోగొట్టుకుని దిక్కుతోచక శ్రీహరిని ప్రార్థిస్తాడు. ఈ స్థితిని గమనించిన శ్రీహరి దేవేంద్రుని ఓ జ్యోతిని వెలిగించి దానిని మహాలక్ష్మీ స్వరూపంగా తలచి పూజించమని సూచిస్తాడు. దేవేంద్రుని పూజకు సంతృప్తి చెందిన లక్ష్మీదేవి దేవేంద్రుని అనుగ్రహించి దుర్వాస మహర్షి శాపం నుంచి విముక్తి కలిగిస్తుంది. శ్రీహరికి ధర్మపత్నిగానే కాకుండా నన్ను కొలిచే భక్తులకు అష్టలక్ష్మీ దేవిగా అనుగ్రహిస్తానని తెలుపుతుంది.

### దీపావళి అంటే తర్వాత గుర్తుకు వచ్చేది సదర్

సదర్ పండగ హైదరాబాద్ మహానగరంలో జరిగే ప్రధాన ఉత్సవాల్లో ఒకటి. ఈ పండగను నగరంలోని యాదవ కులస్తులు మాత్రమే జరుపుకుంటారు. దీపావళి ఉత్సవాల్లో భాగంగా, దీపావళి ముగిసిన రెండో రోజున అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. దీనిని దున్నపోతుల ఉత్సవంగా కూడా వ్యవహరిస్తారు. 'సదర్' అంటే హైదరాబాదీ వ్యవహారికం ప్రకారం 'ప్రధానమైనది' అని అర్థం. యాదవ కులస్తులు ఒక ప్రత్యేకమైన ప్రధాన ఉత్సవంగా ఈ సదర్‌ను నిర్వహించుకుంటారు. అలంకరించిన దున్నపోతులతో యువకులు కుస్తీ పట్టడం ఈ ఉత్సవ ప్రత్యేక విశేషం.



**ఆలేటి రమేశ్**
99487 98982

# ఉప్పల్ కురుమ సంఘం నూతనంగా ఎన్నికైన కమిటీ

**జయభేరి, ఉప్పల్ :**



ఉప్పల్ కురుమ సంఘం నూతనంగా ఎన్నికైన కమిటీ మన శాసనసభ్యులైన బండారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి గొంగడి, రుమాలు, శాలువాలతో సత్కరించడం జరిగింది. బీరప్ప స్వామి గుడి ప్రాంగణంలో కళ్యాణ మండపం ఏర్పాటు సహాయం చేస్తాను అన్నారు. ఏలుగుట్ట చైర్మన్ జన్ని రఘు కురుమ, సోము బాలమని, కమిటి సభ్యులందరిని MLA శాలవతో సత్కరించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న కమిటీ సభ్యులు గోరిగే మల్లేష్ కురుమ, రేవు కృష్ణ కురుమ, గోరిగే పెద్ద మల్లేష్, కొల్లు ఐలయ్య కురుమ, అధ్యక్షులు చిందం వెంకటేశ్ కురుమ, కార్య నిర్వాహక అధ్యక్షులు బర్ల కృష్ణ కురుమ, ఉపాధ్యక్షులు కొండ్ర హనుమంతు కురుమ, ప్రధాన కార్యదర్శి ఎర్ర శ్రీనివాస్ కురుమ, కర్రే శ్రీనివాస్ కురుమ, కోశాధికారి శాగ పెంటయ్య కురుమ, ఉప్పల్ కురుమ యువత కమిటి అధ్యక్షులు ముత్యం, రాకేష్ కురుమ, ప్రధాన కార్యదర్శి కరికే మహేష్, ఉప్పల్ కురుమ మహిళ కమిటీ ఉపాధ్యక్షురాలు ముత్యం లత కురుమ, ప్రధాన కార్యదర్శి కెమిడి ఇందిర కురుమ.

# దీపావళి కిట్.. చిల్డ్రన్ ఆర్ట్

**జయభేరి, హైదరాబాద్ :**

ప్రతిఒక్కరి జీవితంలో చీకట్లు తొలగిపోయి వెలుగు రావాలని ఆకాంక్షించే పండుగ దీపావళి. అలాంటి పండుగను టాపాసుల మోతతో, మితిమీరిన శబ్ద కాలుష్యంతో చెడగొట్టేస్తున్నాం. అందుకే 'క్రాఫ్ టౌన్' అనే పర్యావరణ స్టార్టప్ ఎకో ఫ్రెండ్లీ కిట్ ను పరిచయం చేస్తూ పిల్లల నుంచి పెద్దల వరకు గ్రీన్ దీపావళి ఎలా జరుపుకోవాలో చెబుతోంది. ఏకో ఫ్రెండ్లీ కిట్ ద్వారా పిల్లలే స్వయంగా క్యాండిల్ తయారుచేసుకోవడం నేర్చుకుంటారు. దీనివల్ల పిల్లలకు ఆర్ట్స్ పట్ల ఆసక్తి పెరుగుతుంది. తమ చేతులతో క్యాండిల్స్ తయారుచేసుకోవడం వల్ల పండుగ పట్ల ఎమోషనల్ బాండింగ్ ఏర్పడుతుంది. జీరో ప్లాస్టిక్ దీని ప్రత్యేకత. ఈ కిట్ వాడిన తర్వాత వ్యర్థాలన్నీ మట్టిలో కలిసిపోతాయి.







పండుగలు రాగానే ఈరోజుల్లో పిల్లలతోపాటు పెద్దలు టీవీలు చేస్తూ సమయం వేస్ట్ చేస్తున్నారు. అందుకే పిల్లలు స్వయంగా క్యాండిల్ తయారు చేసుకునేలా కిట్ ను అందిస్తుంది. ఆర్ట్స్ మీద ఇంట్రెస్ట్ ఉన్న పిల్లలు క్యాండిల్స్ ఎలా తయారు చేసుకోవాలి? కళల పట్ల ఆసక్తి ఎలా పెంచుకోవచ్చు ఈ కిట్ చెప్పకనే చెబుతుంది. అంతేకాదు.. పెద్దలు పిల్లలతో గడిపేందుకు సమయం కూడా దొరుకుతుంది. మీరు కూడా అందమైన క్యాండిల్స్ తో దీపావళి జరుపుకోవాలనుకుంటున్నారా.. అయితే క్రాఫ్ టౌన్.ఇన్ Craftown.in వెబ్ సైట్ లాగిన్ కావొచ్చు. వివరాలకు : 9160030300 నెంబర్ కు కాల్ చేయండి.




### తయారీ విధానం ఇలా

ఏకో ఫ్రెండ్లీ కిట్ లో ప్రమిదలు, చెక్కతో కూడిన బ్రష్, మైనంతో కూడిన క్యాండిల్ రా మెటిరీయల్, సహజమైన రంగులుటాయి. చెక్క బ్రష్ తో మనకు నచ్చిన బొమ్మలు, ఆక్రతులు ప్రమిదలపై వేసుకొవచ్చు. ఆ తర్వాత చిన్నపాటి కుండ తీసుకోవాలి. దాంట్లో నీళ్లు పోసి వేడి చేసిన తర్వాత రామెటిరియల్ వేయాలి. 30 నిమిషాల తర్వాత క్యాండిల్స్ మన కళ్లముందు ప్రత్యక్షమవుతాయి. క్యాండిల్ ఎలా తయారుచేసుకోవాలో మొత్తం వివరాలతో కూడిన ఓ పేపర్ కూడా ఉంటుంది. ఇంకెందుకు ఆలస్యం మీరు కూడా ఒకసారి ట్రై చేయండి మరి.

# జైలుకు సికింద్రబాద్ సబ్ రిజిస్ట్రార్ జ్యోతి

**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 30:**

మరో అవినీతి తిమింగలాన్ని అధికారులు అరెస్ట్ చేశారు. బతికున్న వ్యక్తిని మృతి చెందినట్లు నకిలీ పత్రాలు సృష్టించి, కాసులకు కక్కుర్తిపడి ఏకంగా రూ.కోటి విలువైన స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసిన కేసులో ఓ సబ్ రిజిస్ట్రార్‌పై కేసు నమోదైంది. దీంతో పోలీసులు సదరు అవినీతి అధికారిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. ఈ ఘటన సికింద్రాబాద్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే.. సికింద్రాబాద్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్‌గా ఉన్న జ్యోతి అనే అధికారి గతంలో కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేసింది. అయితే సబ్ రిజిస్ట్రార్‌గా ఉన్న సమయంలో ఓ స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. దీంతో పోలీసులు ఆమెను అరెస్టు చేశారుహైదరాబాద్ నగరంలోని ఉప్పుగూడ హనుమాన్‌నగర్‌కు చెందిన లెండ్యాల సురేశ్ అనే వ్యక్తికి.. జీడిమెట్ల ఠాణా పరిధిలోని సుభాష్‌నగర్‌వెంకటాద్రినగర్ సర్వే నంబరు 33/8, 33/11లలో రెండు వందల గజాల ఖాళీ స్థలం ఉంది. దీని ప్రస్తుత మార్కెట్ విలువ సుమారు రూ. కోటి వరకు ఉంటుందని అంచనా. ఈ స్థలాన్ని స్థానిక నేత పద్మజారెడ్డి అలియాస్ కుత్బుల్లాపూర్ పద్మక్క కబ్జా చేసింది. అప్పట్లో కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేసిన జ్యోతి.. ఈ ల్యాండ్ రిజిస్ట్రేషన్ కోసం పద్మజా రెడ్డికి సహకరించింది. సురేశ్ 1992లో మృతి చెందాడని, మరో యువకుడిని తీసుకువచ్చి, అతడే వారసుడంటూ నకిలీ ధ్రువపత్రాలను జ్యోతి సృష్టించింది. ఈ మేరకు నకిలీ మరణ ధ్రువీకరణపత్రం, నకిలీ పాన్‌కార్డు, ఆధార్‌కార్డులు సృష్టించారు. వాటి సాయంతో పద్మజారెడ్డి సోదరి నాగిరెడ్డి కోమలకుమారి పేరిట గతేడాది ఫిబ్రవరిలో స్థలాన్ని రిజిస్ట్రేషన్ పూర్తి చేశారు. ఇటీవల ఆ స్థలం చుట్టూ గోడ నిర్మించడంతో అనుమానం వచ్చిన సురేశ్ ఆరా తీయడంతో అసలు మోసం బయటపడింది. దీంతో ఆగస్టు 16న జీడిమెట్ల పోలీసులకు సురేశ్ ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేపట్టిన ఇన్‌స్పెక్టర్ మల్లేశ్, ఎస్ఐ హరీశ్‌లు పద్మజారెడ్డి, ఆమెకు సహకరించిన మరో ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. విచారణలో అప్పటి సబ్ రిజిస్ట్రార్ జ్యోతి పాత్ర కూడా ఉన్నట్లు తేలింది. దీంతో మంగళవారం పోలీసులు సికింద్రాబాద్ సబ్ రిజిస్ట్రార్ జ్యోతిని అరెస్టు చేసి మేడ్చల్ జిల్లా కోర్టులో హాజరుపరిచారు. విచారణ నిమిత్తం కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో ఆమెను చంచల్‌గూడ జైలుకు తరలించారు.

# బీసీ కమిషన్ పర్యటనలో ప్రోటోకాల్ వివాదం

**జయభేరి, సంగారెడ్డి:**

జిల్లాలో బుధవారం జరిగిన బీసీ కమిషన్ పర్యటనలో ప్రోటోకాల్ వివాదం చెలరేగింది. బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ కి స్వాగతం పలికే సమయంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి హజరుకాలేదు. బీసీ కమిషన్ సభ్యులకు స్వాగతం అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్డీవో రవీందర్ రెడ్డి పలికారు. జిల్లా కలెక్టర్ తీరుపై బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. బీసీ కమిషన్ చైర్మన్ వస్తే ఆహ్వానించడానికి రాదా అంటూ ఫైర్ అయ్యారు. తరువాత సమావేశంలో కలెక్టర్ క్రాంతి వచ్చారు. బీసీ కమిషన్ చైర్మన్ కి జ్ఞాపిక ఇవ్వగా అయన తిరస్కరించారు.

# పరవాడ శివాలయంలో ఘనంగా యాగశాల ప్రారంభోత్సవం

✍ **జయభేరి, పరవాడ:**

మండల కేంద్రం పరవాడ శివాలయంలో బుధవారం యాగశాల ప్రారంభోత్సవం కనుల పండుగలా జరిగింది.గ్రామానికి చెందిన కీ,,శే,, గండి అప్పారావు జ్ఞాపకార్ధం వారి కుమారుడు ప్రముఖ ఎరువుల వ్యాపారి శ్రీ లక్ష్మి ఏజెన్సీస్ యజమాని గండి లోకేష్ దేవి దంపతులు ఆర్థిక సాయంతో నిర్మాణం గావించబడి మాసశివరాత్రి పర్వదినాన వేద పండితులు అందుకూరి ప్రభాకర శాస్త్రి వేద మంత్రోశ్చరణలతో ఆయన ఆధ్వర్యంలో జరిగిన రుద్రహోమం,రుద్రాభిషేకం పూజల్లో లోకేష్‌దేవి దంపతులుతో పాటు గండి వారి కుటుంభ సభ్యులు సతీ సమేతంగా పాల్గొని పరమశివునికి పూజలు నిర్వహించారు.

వేద పండితులు ప్రభాకర శాస్త్రి వేద మంత్రోశ్చరణల నడుమ ఆలయ ప్రధానార్చకులు నాగరాజ శర్మ పరమశివునికి పంచామృతాలతో వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకాలు నిర్వహించారు.ఆలయ ప్రాంగణమంతా ఆధ్యంతం వేద మంత్రాల ధ్వనులతో శివనామ స్మరణ మారుమ్రోగింది. అనంతరం నూతనంగా నిర్మించిన యాగశాలలో హోమ పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు,మాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు,గ్రామ పెద్దలు పైల సన్యాసిరావు మాస్టారు,నాయుకులు పైల రామచంద్రరావు,వార్డు మెంబర్ పోతల అప్పలనాయుడు,గండి శ్రీనువాసరావు, గండి రామకృష్ణ,గండి వెంకటరావు,బండారు అప్పారావు,బానోతు వీరన్న ,చుక్క గోపి,కర్రి ఎర్నాయుడు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.






# స్కూల్ విద్యార్థులకు పుస్తకాలు, ప్లాంక్స్ వితరణ

- మానవత్వం చాటుకున్న ఎన్టీపీసీ ఉద్యోగిని రుగడ లక్ష్మి

✍ **జయభేరి, పరవాడ:**



ఎన్టీపీసీ లో ఆర్ఎల్ఎఐ డిపార్ట్మెంట్ లో సబ్ ఆఫీసర్ గా ఉద్యోగం చేస్తున్న రుగడ లక్ష్మి తన సొంత నిధులు తో పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం పంచాయతీ జిల్లా పరిషత్ హై స్కూల్ లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు 10వ తరగతి ఫైనల్ పరీక్షలుకు ఉపయోగించుటకు కొరకు ప్లాంక్స్, జామెంట్రీ బాక్సస్, నోట్ బుక్స్ ను మొత్తం 23 మంది విద్యార్థులకు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే ఎన్టీపీసీ కంపెనీలో బాయిలర్ మరియు మిల్ రిజెక్ట్ ఏరియాలలో మెయింటినెన్స్ వర్కర్స్ గా పని చేస్తున్న సుమారు 100 మంది వర్కర్స్ కి తన సొంత నిధులుతో ఫ్యాంట్ మరియు షర్ట్ క్లాత్ లను మంగళవారం రుగడ లక్ష్మి చేతులు మీదగా వర్కర్స్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎన్టీపీసీ బాయిలర్ మరియు మిల్ రిజెక్ట్ ఏరియా మెయింటినెన్స్ వర్కర్స్, రుగడ లక్ష్మి కు ధన్యవాదములు తెలియజేశారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

- పరకాల మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి

✍ **జయభేరి, పరకాల, అక్టోబర్ 30:**

పరకాల నియోజకవర్గంలోని వెంకటేశ్వర్లపల్లె గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (కమలపూర్) వారి ఆధ్వర్యంలో వెంకటేశ్వర్లపల్లె గ్రామంలో బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి. అనంతరం చైర్మన్ రాజిరెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన పంటను ప్రభుత్వం కెటాయించిన సెంటర్ లలో మాత్రమే విక్రయించాలి అప్పుడే ప్రభుత్వం ఇచ్చే సన్నరకాలకు ₹500/ రూపాయల బోనస్ వర్తిస్తుంది. దలారులకు విక్రయించి మోసపోకూడదు అని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమానికి పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దాసరి బిక్షపతి, డైరెక్టర్ శ్రీలతతిరుపతి రెడ్డి, ఎఇఓ రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు యార రఘు, సమన్వయ కమిటీ సభ్యులు పెద్దబోయిన రవిందర్, సీనియర్ నాయకులు ఎరుకల అంజిరెడ్డి, పెండ్యాల విక్రం రెడ్డి, చెరుకుపల్లి రామచంద్రారెడ్డి, చెరుకుపల్లి సమ్మిరెడ్డి, చెరుకుపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, పాక పోచయ్య, ఆకుల రాజు, ఎరుకల అనంతరెడ్డి, గునిగంటి సదానందం, కారోబార్ వంగ రవీందర్, గ్రామ రైతులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, చెరుకుపల్లి రామిరెడ్డి, చిప్ప రాజేందర్, పెగడసమ్మయ్య, సెంటర్ ఇన్చార్జీలు పెండ్యాల మహేందర్ రెడ్డి, పెగడ ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# అభిజిత్ ఫెర్రో టెక్ కంపెనీ కార్మికులు గడ్డి ఆకులు తింటూ నిరసన

✍ **జయభేరి, పరవాడ:**




అనకాపల్లి జిల్లాలో ఉన్న అభిజిత్ ఫెర్రో టెక్ కంపెనీ కార్మికులు గడ్డి ,ఆకులు తింటూ సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సిఐటియు అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ఆర్ శంకరరావు మాట్లాడుతూ 17 రోజులుగా అచ్యుతాపురం ఎస్ ఈ జెడ్ లో గల అభిజిత్ ఫెర్రో టెక్ మూసివేసిన పరిశ్రమను తెరిచి వెయ్యి మంది కార్మికులకు ఉపాధి కల్పించాలని ఆందోళన చేస్తున్న యాజమాన్యం కార్మికుల గోడు పట్టించుకోవడంలేదని యాజమాన్యం అక్రమంగా లే ఆఫ్ ప్రకటించిందని. లే ఆఫ్ ప్రకటించే ముందు చట్టపరంగా తీసుకోవాల్సిన అనుమతులు కూడా తీసుకోలేదని. దీనివల్ల బకాయి వేతనాలు, బోనస్సు లేక గడ్డి, ఆకులు తింటూ 1000 మంది కార్మికులు రోడ్డున పడ్డారని. నిబంధనలు పాటించని కంపెనీ యాజమాన్యాన్ని వెంటనే అరెస్టు చేయాలని.కంపెనీ ఉత్పత్తి ప్రారంభించ డానికి ప్రభుత్వం చర్యలు తీసుకొని కార్మికులని రోడ్డును పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని. కార్మికులకు రావాల్సిన బకాయి వేతనాలు, బోనస్ వెంటనే చెల్లించాలని, ప్రభుత్వం నుండి కోట్లాది రూపాయలు రాయితీలు పొందుతున్న కంపెనీ యజమానులు కంపెనీలు మూసివేసి కార్మికులను రోడ్డున పడేస్తున్నారని, కార్మిక శాఖ అధికారులు కంపెనీ మూతపడినా స్పందనలేదని.అతి తక్కువ ధరలకు భూములు ఇచ్చిన రైతులు ఈరోజు ఉపాధి లేకుండా రోడ్డును పడ్డారని. కావున తక్షణమే డెవలప్మెంట్ కమిషనర్ ,ప్రభుత్వం చొరవ తీసుకొని కంపెనీ తెరిచేలా చర్యలు తీసుకోవాలని లేదంటే జిల్లా వ్యాప్త ఉద్యమంగా ఉదృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము, మండల కన్వీనర్ కె.సోము నాయుడు అభిజిత్ కార్మికులు పాల్గొన్నారు.

# సొంత గూటికి చేరిన మాజీ వార్డు సభ్యులు బిజిలి సుధాకర్



✍ **జయభేరి, చందంపేట :**

ఇటీవల బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన చందంపేట మండలం గగిల్లపురం మాజీ వార్డు సభ్యులు బిజిలి సుధాకర్ సొంత గూటికి నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం లో పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వర్ష కాలం రైతు బంధు ఎంత వరకు అందించలేదు అని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే రాష్టం అభివృద్ధి చెందింది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ గంగిడి కొండల్ రెడ్డి, వేముల రాజు, బోడ్డుపల్లి కృష్ణ, బుయ్య రామకృష్ణ, కంకణాల భూపాల్ రెడ్డి, వింజామురి రాములు, బూడిద శ్రీశైలం, గొడుగు రాములు, తదితరులు ఉన్నారు.

# ఉత్తమ అవార్డు వచ్చినందుకు సన్మానం

✍ **జయభేరి, దేవరకొండ :**




లకుమారపు మల్లయ్య కు వరించిన ఉత్తమ అవార్డు లకుమారపు మల్లయ్యకు ఉత్తమ సామాజిక సేవా జాతీయ అవార్డు 2024 గాను ఉత్తమ అవార్డు లభించింది బహుజన సాహిత్య అకాడమీ వారిచే నియామక పత్రాన్ని అందించినారు అలుపెరుగని పోరాటం జైలు పోలీస్ దెబ్బలకు బెదరని మల్లన్న ఉద్యమాలు చేసిన నాయకుడిగా గుర్తింపు తెలంగాణ ఆవిర్భా నీ చైతన్యం చేసిన నాయకుడుగా గుర్తింపు సేవ రంగంలో తరిస్తున్న లకుమారపు మల్లయ్య గ్రామీణ ప్రాంతం నుండి జాతి స్థాయికి ఎదిగిన మల్లయ్య రాజకీయాల్లో రంగప్రవేశం ప్రజా సేవకై నడుం బిగించి ముందడుగు వేసినారు వీటన్నిటికీ గుర్తించి లకుమారపు మల్లయ్యకు ఉత్తమ అవార్డును దేవరకొండలో మరో శబరి మలలో పూజలు చేసే విధంగా పేరు ప్రఖ్యాతలుగాంచిన అయ్యప్ప దేవాలయం చిలువేరు చంద్రమౌళి గురుస్వామి నాగేశ్వరరావు గురుస్వామి సోమ నరేందర్ మిగతా ఆలయ కమిటీ సభ్యులు లకుమారు మల్లయ్యకు ఉత్తమ అవార్డు వచ్చినందుకు గాను ప్రత్యేకంగా అభినందించి శాలువాలతో సత్కరించి ఆశీర్వాదం ఇచ్చినారు. లకుమారి మల్లయ్య మాట్లాడుతూ నాకు సాక్షాత్తు అయ్యప్ప స్వామి నాకు వరం ఇచ్చిన వలె భావించి నేను ప్రజలకు ఇంకా నా సాయి శక్తుల సేవ చేసుకుంటానని ఆనందం వ్యక్తం చేసినారు.

# డాక్టరేట్ పొందిన కేతావత్ కు సన్మానం

✍ **జయభేరి, దేవరకొండ :**



కాకతీయ యూనివర్సిటీలోని పొలిటికల్ సైన్స్ లో డాక్టరేట్ పొందిన కేతావత్ రవీందర్ నాయక్ ను బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు, రమావత్ రవీంద్ర కుమార్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కృషి పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నిరుపేద కుటుంబంలో జన్మించిన రవీందర్ డాక్టరేట్ సాధించారని అన్నారు.రవీందర్ అన్ని వర్గాలకు సేవ చేస్తూ మరింత ఉన్నత స్థాయిలో ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. డాక్టరేట్ పొందిన రవీందర్ పేద ప్రజలకు, సమాజ శ్రేయస్సుకు తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించాలి

✍ **జయభేరి, ఘట్కేసర్ :**

ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలో బుధవారం మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అధ్యక్షతన తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే రాష్ట్రస్థాయి శిక్షణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ.. కుల గణన కోసం నియమించిన అధికారులు ప్రతి ఒక్కరూ, ప్రతి ఒక్క ఇంటికి వెళ్లి పారదర్శకంగా సర్వే నిర్వహించాలని ఆదేశించడం అయినది. అదేవిధంగా ప్రజలు కూడా అధికారులు అడిగిన కుటుంబ సభ్యుల వివరాలు, ఆధార్ కార్డులు ఇచ్చి సహకరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ బి చంద్రశేఖర్, కౌన్సిలర్ కుతాది రవీందర్, మేనేజర్ వెంకట రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీను, రిటైర్డ్ మేనేజర్ మల్లారెడ్డి, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ఆశ వర్కర్లు, కుల గణన జాబితా కోసం నియమించిన అధికారులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడాలి

- స్వచ్ఛ దీవాలి.. శుభ్ దీవాలి అనే నినాదం
- ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య




✍ **జయభేరి, ఘట్కేసర్ :**

ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో బుధవారం ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అధ్యక్షతన స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ దీవాలి శుభ్ దీవాలి అనే నినాదంతో కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ.. దీపావళి పండుగ సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలుపుతూ ఇంట్లో ప్రతి ఒక్కరూ పర్యావరణానికి హాని కలిగించే ఎక్కువ పొగ కలిగినటువంటి పేలుడు పదార్థాలు వాడకూడదని వాటి స్థానంలో మట్టి దీపం కంచులు వాడి పర్యావరణాన్ని కాపాడాలని ఉద్దేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ బి చంద్రశేఖర్, కౌన్సిలర్ కుతాది రవీందర్, మున్సిపల్ మేనేజర్ వెంకటరెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీను, రిటైర్డ్ మేనేజర్ మల్లారెడ్డి, మున్సిపల్ స్టాప్, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# కార్తీకమాసంలో ఆలయాల దర్శనానికి ఆర్టీసీ అద్దె బస్సులు.

- చెంగిచెర్ల డిపో మేనేజర్ కే కవిత



✍ **జయభేరి, మేడిపల్లి :**

కార్తీకమాసంలో భక్తులు ఆలయాలను దర్శించుకునేందుకుగాను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చెంగిచెర్ల డిపో నుండి అతి తక్కువ ధరకు ఆర్టీసీ బస్సులను అద్దెకు ఇవ్వనున్నట్లు డిపో మేనేజర్ కే కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో బుధవారం ఆమె మాట్లాడుతూ.. కార్తీక మాసం సందర్భంగా ఆలయాలను దర్శించుకోవడంతో పాటు వివాహాది శుభకార్యాలు అధికంగా ఉన్నందున ఆర్టీసీ చెంగిచెర్ల డిపో నుండి సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ బస్సులు డిపాజిట్ లేకుండా 10% రాయితీతో అద్దెకు ఇవ్వనున్నట్లు చెప్పారు. కార్తీక మాసం సందర్భంగా దివ్యదర్శని పేరుతో చెంగిచెర్ల నుండి ఉప్పల్ చౌరస్తా, చీరాల లక్ష్మీనరసింహస్వామి ఆలయం, కీసరగుట్ట, రత్నాలయం, బద్రీనాథ్ ఆలయం, వర్గల్ సరస్వతి ఆలయం, కొమురవెల్లి మల్లన్న ఆలయం, కొండపోచమ్మ ఆలయం, వెళ్లి తిరిగి డిపోకు చేరుకుంటుందని చెప్పారు. అందులో పెద్దలకు రూ. 500, పిల్లలకు రూ. 300 ఉంటుందన్నారు. ప్రతి శనివారము నడిచే ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరచుకోవాలని కోరారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై శిక్షణ

- సర్వేను పారదర్శకంగా చేపట్టాలి



✍ **జయభేరి, అక్టోబర్ 30:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతం చేసేందుకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా శామీర్ పేట్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో మమతాబాయి ఆధ్వర్యంలో ఎన్యుమరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి సర్వే ఏ విధంగా చేయాలి మరియు ఫాం ఏ విధంగా నింపాలి అనే అంశంపై సలహాలు సూచనలు అందించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో వినూత్న, ఎంపీఎస్ఓ రవీందర్, పంచాయితీ కార్యదర్శులు, సూపర్ వైజర్ లు తదితరులు పాల్గొన్నారు.



## దిగొచ్చిన కాంగ్రెస్ సర్కార్

- ఫలించిన బీఆర్ఎస్ పార్టీ పోరాటం
- విద్యుత్ భారాన్ని మోపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది

**జయభేరి, దేవరకొండ :**

విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనలను తిరస్కరించాలని కోరుతూ, 2024 అక్టోబర్ 21న విద్యుత్ నియంత్రణ మండలికి పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు, పలువురు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు కలిసి విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ పార్టీ పోరాటంతో ఈఆర్సీ తెలంగాణలో విద్యుత్ ఛార్జీల పెంపును నిలిపివేసింది.విద్యుత్ చార్జీల పెంపును ఆపినందుకు ప్రజల తరఫున బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో సంబరాలు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల పైన అడ్డగోలుగా విద్యుత్ చార్జీలు పెంచాలని ప్రభుత్వం చేసిన ప్రయత్నాన్ని సరైన పద్ధతిలో శాస్త్రీయంగా ఈ ఆర్ సి ముందు ఉంచడంలో విజయం సాధించామన్నారు. మొత్తం ఉమ్మడి రాష్ట్ర చరిత్ర నుంచి మొదలుకొని ఇప్పటిదాకా ప్రధాన ప్రతిపక్షం యొక్క వాదనలోని సహేతుకతను, న్యాయాన్ని విని సంపూర్ణంగా చార్జీల పెంపు ప్రతిపాదనలను ఈ ఆర్ సి తిరస్కరించడం ఇదే మొదటిసారి అని అన్నారు. పది సంవత్సరాల్లో ఏనాడూ విద్యుత్ చార్జీలు పెంచని మన ప్రభుత్వానికి భిన్నంగా కేవలం 10 నెలల్లోనే 18,500 కోట్ల రూపాయల విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనలను ప్రభుత్వం చేస్తే ప్రధాన ప్రతిపక్షంగా వాటిని వ్యతిరేకించాలని పబ్లిక్ హియరింగ్ లో పాల్గొని ఈ ఆర్ సి ని ఒప్పించగలిగాం అని పేర్కొన్నారు.విద్యుత్ ఛార్జీలు పెంచితే ఉద్యమం తప్పదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్ల పంపిణీ

- నేనావత్ బాలు నాయక్



**జయభేరి, దేవరకొండ :**

ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రతి ఒక్కరి క్షేమం గురించి ఆలోచిస్తుందని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్లను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యేని గీత కార్మికులు,అధికారులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల భద్రత, ఆరోగ్యం, క్షేమం అన్నింటిని పరిగణలోకి తీసుకొని కాటమయ్య రక్షణ కవచాలను పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. గీత కార్మికులకు అవసరమైన సహాయం అందించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందన్నారు. చెట్లపై పనిచేస్తున్న కార్మికులు ప్రమాదాల బారిన పడకుండా కాటమయ్య రక్షక కవచం కిట్లు అందించడం జరుగుతోందని చెప్పారు. ఈ కిట్ కార్మికులకు ప్రాథమిక రక్షణను అందిస్తూ, ప్రమాదాల కారణంగా గాయపడకుండా ఉండేందుకు దోహదం చేస్తుందని తెలిపారు. గౌడ కులస్తులకు ప్రభుత్వ పక్షాన పెన్షన్లు, ప్రమాదాల సమయంలో పరిహారం అందించడానికి చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వానికి అధికారం చేపట్టే సమయంలో ఆర్థికంగా చాలా సంకటంలో ఉన్న కూడా సంక్షేమం పైన ప్రభుత్వం కట్టుబడి ఉంది అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, సీపీఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహా రెడ్డి,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, పిఎసిఎస్ చైర్మన్ జాల నర్సింహా రెడ్డి, డాక్టర్ వేణుధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్దన్ రెడ్డి,మాజి ఎంపీపీ జాని యాదవ్,మాజి జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్,మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్,గోవింద్,మాజి జడ్పీటీసీ బుజ్జి లచ్చీరాం నాయక్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్,కృష్ణయ్య, సీనియర్ నాయకులు తిపార్తి రూక్మా రెడ్డి, హన్మంతు వెంకటేష్ గౌడ్,శీరందాస్ కృష్ణయ్య,మాజి సర్పంచులు పాప నాయక్, దొండేటి మల్లా రెడ్డి,రాజు నాయక్,రంగయ్య గౌడ్,యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, జైపాల్ నాయక్,అశోక్, లక్ష్మణ్, రమేష్‌నాయక్,బాబు రామ్ నాయక్, శుభాస్ నాయక్, ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్,ఎస్ ఐ నరసింహా,సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## 5న తెలంగాణకు రాహుల్

**జయభేరి, విజయవాడ, అక్టోబరు 30:**

కాంగ్రెస్ పార్టీ రూటు మార్చింది. ఎన్నికల తర్వాత ప్రజలకు దగ్గరగా ఉండాలని భావిస్తోంది. కొత్త కొత్త కార్యక్రమం పేరిట ప్రజల్లో ఉండేందుకు ఆలోచన చేస్తోంది. 2029 సార్వత్రిక ఎన్నికలకు ఇప్పటి నుంచి స్కెచ్ వేసినట్టు కనిపిస్తోంది. పాత పద్ధతులను దూరం పెట్టింది. నిత్యం ప్రజలు, కార్యకర్తలతో దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ. ఈ నేపథ్యంలో నవంబర్ ఐదున తెలంగాణకు రానున్నారు రాహుల్‌గాంధీ.కాంగ్రెస్ పార్టీ వేగం పెంచింది. వచ్చే ఎన్నికల్లో మోదీ సర్కార్‌ను గద్దె దించాలని ప్లాన్ చేస్తోంది. దానికి ఇప్పటి నుంచే మెల్లగా అడుగులు వేస్తోంది. కేవలం ఎన్నికలకు మాత్రమే వస్తామనే అపవాదును తొలగించే ప్రయత్నం చేస్తోంది.లేటెస్ట్‌గా 'సంవిధాన్ సన్మాన్ సమ్మేళన్' కార్యక్రమం పేరిట తెలంగాణకు రానున్నారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ. నవంబర్ ఐదున హైదరాబాద్‌కు వస్తున్నారు. సంవిధాన్ కార్యక్రమం పేరిట ఇప్పటికే చాలా రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారాయన.నేతలు, కార్యకర్తలతో మమేకం అవుతున్నారు. కాంగ్రెస్ పార్టీ వైఖరిని విడమరిచి చెబుతున్నారు.సింగిల్ అజెండాతో రాహుల్‌గాంధీ ముందుకెళ్తున్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలన్నది ఆయన ఆలోచన. రాజకీయాలు కొన్ని వర్గాల చేతుల్లో ఉందన్నది ఆయన భావన.దేశ జనాభాలో 90 శాతం మంది వ్యవస్థ బయటే ఉన్నారని, 10 శాతం వ్యక్తుల చేతుల్లో రాజ్యాంగం ఉందని భావిస్తున్నారు రాహుల్‌గాంధీ. సమాజంలోని వివిధ వర్గాలను భాగస్వాములను చేయడానికి తొలుత జనాభా సంఖ్యను నిర్ధారించాల్సిన అవసరాన్ని నొక్కి వక్కాణిస్తున్నారు. వచ్చే ఏడాది నుంచి జనాభా లెక్కింపు మొదలుపెట్టాలని కేంద్రం ఆలోచన చేస్తోంది. వెనుకబడిన కులాలు, దళితులు, గిరిజనులు, మైనార్టీలు ఉన్నత కులాలకు చెందిన జనాభా ఎంత ఉందో తెలుసుకునేందుకు కుల గణన ద్వారానే సాధ్యమవుతుందని బలంగా నమ్ముతున్నారు కాంగ్రెస్ అగ్రనేత.పనిలో పనిగా రాష్ట్రాల్లో పార్టీ పరిస్థితి గురించి ఆరా తీయనున్నారు రాహుల్‌గాంధీ. దానికి అనుగుణంగా ప్రణాళికలు రచించనున్నారు. అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో చేపడుతున్న కార్యక్రమాల గురించి పార్టీ నేతలకు కీలక సూచనలు ఇవ్వనున్నారు.



# ఆర్‌సీబీ సారథిగా కోహ్లీ?

- తుది నిర్ణయం విరాట్‌దే
- శ్రేయస్‌ను వదిలేయనున్న కేకేఆర్
- ఫ్రాంచైజీ కోసం గిల్ త్యాగం
- ఆసక్తికరంగా ఐపీఎల్ రిటెన్షన్స్

**జయభేరి, బెంగళూరు :**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో ఇంతవరకూ ట్రోఫీ గెలవకపోయినా అత్యంత ప్రజాదరణ కలిగిన జట్లలో ఒకటైన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ)ను ఆ జట్టు మాజీ సారథి విరాట్ కోహ్లీ మళ్లీ నడిపించనున్నాడా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. 2013 నుంచి తొమ్మిదేండ్ల పాటు జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి 2021లో తప్పుకున్న కోహ్లీ.. మళ్లీ వచ్చే సీజన్‌లో సారథ్య పగ్గాలు చేపట్టనున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఐపీఎల్ రిటెన్షన్స్‌కు గురువారం (అక్టోబర్ 31) సాయంత్రంతో తెరపడనున్న నేపథ్యంలో ఆర్‌సీబీని గత మూడు సీజన్ల పాటు నడిపించిన దక్షిణాఫ్రికా దిగ్గజం ఫాఫ్ డుప్లెసిస్‌ను అతడి వయసు (40 ఏండ్లు) రీత్యా రిటైన్ చేసుకోవడం కష్టమేనని తెలుస్తోంది. మ్యాక్స్‌వెల్ వంటి హిట్టర్‌పైనా బెంగళూరు ఆసక్తి కనబరచడం లేదు. దీంతో మళ్లీ కోహ్లీకే కెప్టెన్సీ బాధ్యతలు అప్పజెప్పనున్నట్టు బెంగళూరు వర్గాల సమాచారం. ఒకవేళ కేఎల్ రాహుల్ (లక్నో సూపర్ జెయింట్స్), రిషభ్ పంత్ (ఢిల్లీ క్యాపిటల్స్), శ్రేయాస్ అయ్యర్ (కోల్‌కతా) వేలంలోకి వస్తే వారిలో ఎవరినో ఒకరిని దక్కించుకుని కెప్టెన్సీ అప్పగించొచ్చన్న పుకార్లూ షికార్లు చేస్తుండగా అనూహ్యంగా కోహ్లీ పేరు తెరపైకి రావడం గమనార్హం. మరి ఆర్‌సీబీ మేనేజ్‌మెంట్ ప్రతిపాదనకు కోహ్లీ అంగీకరిస్తాడా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది.

**శ్రేయస్‌కు నో చెప్పిన కేకేఆర్!**

పదేండ్ల విరామం తర్వాత తమ జట్టుకు ఐపీఎల్ ట్రోఫీని అందించడంలో కీలకపాత్ర పోషించిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌ను కోల్‌కతా నైట్‌రైడర్స్ (కేకేఆర్) వదులుకోనున్నట్టు సమాచారం. 2022 వేలానికి ముందు అయ్యర్‌ను కేకేఆర్ రూ. 12.25 కోట్లతో దక్కించుకుని కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది. గతేడాది కోల్‌కతా టైటిల్ నెగ్గడంతో ఈసారి రిటెన్షన్ టాప్1 పేరు (రూ. 18 కోట్లు) తనదే ఉండాలని అయ్యర్ పట్టుబట్టగా మేనేజ్‌మెంట్ అందుకు 'నో' చెప్పినట్టు తెలుస్తోంది. అయ్యర్‌తో పాటు గతేడాది మినీ వేలంలో రికార్డు ధర దక్కించుకున్న మిచెల్ స్టార్క్, స్టార్ ఆల్‌రౌండర్ ఆండ్రీ రస్సెల్‌నూ ఆ ఫ్రాంచైజీ వేలానికి వదిలేయనున్నట్టు వార్తలు వస్తున్నాయి. అయితే అయ్యర్‌ను రిటైన్ చేసుకోకపోయినా రైట్ టు మ్యాచ్ (ఆర్టీఎం) ఆప్షన్ ద్వారా దక్కించుకోవాలనే భావనలో మేనేజ్‌మెంట్ ఉన్నట్టు కేకేఆర్ వర్గాలు చెబుతున్నాయి. రింకూ సింగ్, సునీల్ నరైన్, వరుణ్ చక్రవర్తి, రమణ్‌దీప్ సింగ్‌ను కేకేఆర్ రిటైన్ చేసుకోనున్నట్టు వినికిడి.

**శుభ్‌మన్ గిల్ త్యాగం**

గుజరాత్ టైటాన్స్ సారథి శుభ్‌మన్ గిల్ ఫ్రాంచైజీ కోసం తన వేతనాన్ని తగ్గించుకునేందుకు సిద్ధమయ్యాడు. టాప్1 రిటెన్షన్‌గా కాకుండా టాప్2 (రూ. 14 కోట్లు) ప్లేయర్‌గా ఉండేందుకు అతడు ఆమోదం తెలిపాడు. రషీద్ ఖాన్ మొదటి రిటెన్షన్‌గా ఉండనున్నాడు. సాయి సుదర్శన్, రాహుల్ తెవాటియా, షారుక్ ఖాన్ మిగతా జాబితాలో ఉన్నారు. జట్టు కోర్ గ్రూప్ కోసమే గిల్ తన వేతనాన్ని తగ్గించుకున్నట్టు టైటాన్స్ వర్గాలు తెలిపాయి. గతేడాది ఫైనలిస్టులు సన్‌రైజర్స్ హైదరాబాద్.. హెన్రిచ్ క్లాసెన్, పాట్ కమిన్స్, అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, నితీశ్ కుమార్‌రెడ్డిని రిటైన్ చేసుకోనున్నట్టు సమాచారం. చెన్నై సూపర్ కింగ్స్.. రుతురాజ్ గైక్వాడ్, రవీంద్ర జడేజా, శివమ్ దూబే, మతీశ పతిరానతో పాటు అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా మహేంద్రసింగ్ ధోనీని రిటైన్ చేసుకునేందుకు సిద్ధమైంది.



# వెయిట్ లాస్ డ్రింక్

- పదిహేను రోజుల్లో 5 కిలోలు ఎలా తగ్గాలో చెప్పిన ఫిట్నెస్ ట్రైనర్, ఈ డ్రింక్ రెసిపీని ప్రయత్నించండి
- మీరు వేగంగా బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్నారా? పరగడుపున జీలకర్ర నీరు తాగడం వల్ల బరువు తగ్గవచ్చని ఫిట్ నెస్ ట్రైనర్ చెబుతున్నారు. అయితే ఇది నిజమేనా? అది ఎలా పనిచేస్తుందో తెలుసుకోండి.

బరువు తగ్గడానికి ప్రయత్నించే వారు వ్యాయామాలతో పాటూ, కొన్ని రకాల ఆహారాలను తినడం ద్వారా బరువు త్వరగా తగ్గించవచ్చు. జీలకర్ర, దాల్చినచెక్క, నిమ్మకాయ లేదా ఆపిల్ సైడర్ వెనిగర్‌తో చేసిన పానీయాలు తాగడం వల్ల బరువు త్వరగా తగ్గే అవకాశం ఉంది. కానీ ఫిట్ నెస్ ట్రైనర్ రెండు వారాల్లో బరువు తగ్గడానికి మీకు సహాయపడే డ్రింక్స్ కొన్ని ఉన్నాయి.

**జీలకర్ర నీరు**

ఫిట్నెస్ ట్రైనర్ సునీల్ శెట్టి తన ఇన్స్టాగ్రామ్ పేజీలో ఇటీవల ఒక వీడియోలో 'కఠినమైన డైటింగ్ లేకుండా 15 రోజుల్లో 5 కిలోల బరువు తగ్గే మార్గాలు' గురించి వివరించారు. ప్రతిరోజూ నిద్ర లేవగానే జీలకర్ర నీళ్లు తాగండి. మిల్క్ టీ మానేసి బ్లాక్ టీ తాగడం అలవాటు చేసుకోండి. ప్రతిరోజూ లంచ్, డిన్నర్ కు ముందు పండు, వెజిటబుల్ సలాడ్ ఉండేలా చూసుకోవాలి. ప్రతి భోజనం తర్వాత ఆపిల్, బీట్ రూట్, క్యారెట్ జ్యూస్ ఉండేలా చూసుకోవాలి.

**బరువు తగ్గించే చిట్కాలు పనిచేస్తాయా?**

సునీల్ చెప్పిన డైట్ టిప్స్ బరువు తగ్గడానికి దోహదం చేస్తాయో లేదో తెలుసుకోవడానికి పోషకాహార నిపుణుడు పాయల్ కొఠారి సలహాలు తీసుకున్నాము.

"ఈ చిట్కాలు ఖచ్చితంగా బరువు తగ్గడానికి సహాయపడతాయి, ఎందుకంటే వాటిలో ప్రతి ఒక్కటి జీవక్రియను పెంచడం, ఆకలి నియంత్రణ లేదా కేలరీల తీసుకోవడం తగ్గించడం ప్రోత్సహిస్తుంది. అయినప్పటికీ, దీనితో పాటు కేలరీల లోటు రాకుండా ఆహారాన్ని తీసుకోవాల్సిన అవసరం కూడా ఉంది. లేకపోతే అది పనిచేయదు' అని ఆయన వివరించారు.

**జీలకర్ర నీరు**

ఉదయం లేచిన వెంటనే జీలకర్ర నీటిని తీసుకోవడం వల్ల పదిహేను రోజుల్లోనే అయిదు కిలోల వరకు బరువు తగ్గే అవకాశం ఉంది. ఇది మంచి పోషక శోషణకు సహాయపడుతుంది. పొట్ట ఉబ్బరం తగ్గిస్తుంది. మీ రోజును జీలకర్ర నీటితో ప్రారంభించడం వల్ల జీర్ణక్రియను నియంత్రించడానికి, మిమ్మల్ని మీరు హైడ్రేట్ గా ఉంచడానికి సహాయపడుతుంది. ఇది జీవక్రియ ఆరోగ్యానికి అవసరం.

**వెజిటబుల్ సలాడ్ ఉపయోగాలు**

మధ్యాహ్న భోజనానికి ముందు సలాడ్

మధ్యాహ్న భోజనానికి ముందు ఫైబర్ అధికంగా ఉండే సలాడ్ తినడం మీకు త్వరగా పొట్ట నిండుతుంది. కాబట్టి మీరు మధ్యాహ్న భోజనం తక్కువగా తక్కువగా తినే అవకాశం ఉంది. ఆకు కూరలు, దోసకాయలు, టమోటాలు, బెల్ పెప్పర్స్ వంటి తక్కువ కేలరీల కూరగాయలను సలాడ్ కోసం ఎంచుకోండి. ఇలా తినడం వల్ల శరీరం తీసుకునే కేలరీలను తగ్గిస్తుంది. సలాడ్ల నుండి వచ్చే ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుంది, దీర్ఘకాలిక బరువు నిర్వహణకు తోడ్పడుతుంది.

**పండ్ల జ్యూసులు**

లంచ్ తర్వాత జ్యూస్

చాలామంది ఆపిల్, బీట్ రూట్, క్యారెట్ వంటివి పచ్చిగా తినకుండా జ్యూసు రూపంలో తాగేందుకు ఇష్టపడతారు. ఇది బ్లడ్ షుగర్ లెవల్స్ ను పెంచుతుంది, జ్యూస్ లా కాకుండా వాటిని తినడం ముఖ్యం. ఇది పోషకాలతో నిండినది. పండ్ల ఆధారిత రసాలు రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి.

**పాల పానీయాలు వద్దు**

టీ, కాఫీలను తాగేవారు అందులో పాలను వేసుకోవడం మానేయాలి. టీలో ఉండే పాలు, చక్కెర కలిసి శరీరానికి కేలరీలు, కఫాన్ని జోడిస్తాయి. కాబట్టి బ్లాక్ కాఫీ లేదా టీకి మారడం వల్ల మీరు తీసుకునే కేలరీల సంఖ్య తగ్గుతుంది. బ్లాక్ కాఫీలో కెఫిన్ కూడా ఉంటుంది, ఇది జీవక్రియను కొద్దిగా పెంచుతుంది. కొవ్వును కరిగించేందుకు సహాయపడుతుంది.

# మూవీభేరి

## ఇదే నిజమైన దీపావళి

కన్నడంలో విజయవంతమైన 'సప్తసాగర దాచే ఎల్లో' (తెలుగులో 'సప్తసాగరాలు దాటి') చిత్రం ద్వారా యువతరానికి చేరువైంది కథానాయిక రుక్మిణి వసంత్. ఈ భామ 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' సినిమా ద్వారా తెలుగులో అరంగేట్రం చేస్తున్నది. ఆమె కథానాయికగా నటించిన తాజా కన్నడ చిత్రం 'బఘీర' నేడు ప్రేక్షకులముందుకొస్తున్నది. 'కేజీఎఫ్' ఫేమ్ ప్రశాంత్‌నీల్ కథనందించిన ఈ చిత్రానికి డా॥ సూరి దర్శకత్వం వహించారు. హోంబలే ఫిల్మ్స్ నిర్మించింది. ఈ సందర్భంగా రుక్మిణి వసంత్ చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'ఇదొక సూపర్‌హీరో యాక్షన్ థ్రిల్లర్ మూవీ. ఈ తరహా సినిమాల్లో కథానాయికల పాత్రలకు అంతగా ప్రాధాన్యత ఉండదని అంటారు. కానీ నా క్యారెక్టర్ కథాగమనంలో చాలా కీలకంగా ఉంటుంది. ఇందులో నేను స్నేహ అనే డాక్టర్ పాత్రలో కనిపిస్తా. ఈ కథలో ఇంటెన్స్ యాక్షన్‌తో పాటు చక్కటి లవ్‌స్టోరీ కూడా ఉంటుంది' అని చెప్పింది. 'సప్తసాగరాలు దాటి' చిత్రం తర్వాత అభినయప్రధాన పాత్రలు లభిస్తున్నాయని, భవిష్యత్తులో మరిన్ని ఛాలెంజింగ్ రోల్స్ కోసం ఎదురుచూస్తున్నానని చెప్పింది రుక్మిణి వసంత్. తన కెరీర్‌లో దీపావళి సందర్భంగా విడుదలవుతున్న తొలి సినిమా ఇదేనని, ఈ ఏడాది తనకు నిజమైన దీపావళిలా అనిపిస్తున్నదని ఆమె ఆనందం వ్యక్తం చేసింది. ప్రస్తుతం తెలుగులో కొన్ని సినిమాల కోసం చర్చలు జరుగుతున్నాయని, ఆ వివరాలను త్వరలో వెల్లడిస్తానని చెప్పింది.





## నయనతారపై డాక్యుమెంటరీ..

ముంబై : దక్షిణాది సూపర్ స్టార్ నటి నయనతారపై .. నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీ రూపొందించింది. నవంబర్ 18వ తేదీన ఆ డాక్యుమెంటరీని ప్రసారం చేయనున్నట్లు నెట్‌ఫ్లిక్స్ ప్రకటించింది. ఆ రోజే నయనతార 40వ పుట్టిన రోజు జరుపుకోనున్నది. నయనతార: బియాండ్ ద ఫెయిరీ టేల్ అనే టైటిల్‌తో డాక్యుమెంటరీని రిలీజ్ చేస్తున్నారు. సాధారణ జీవితం నుంచి ఫిల్మ్ ఇండస్ట్రీలో అత్యున్నత స్థాయి నటిగా ఎలా ఎదిగారన్న కోణంలో డాక్యుమెంటరీని రూపొందించారు. నటి నయనకు చెందిన ఎన్నో తెలియని విషయాలను దాంట్లో చూపించనున్నారు. యువత తమ కలలను ఎలా సాకారం చేసుకోవాలన్న సందేశాన్ని ఆమె ఇవ్వనున్నారు. కూతురిగా, సోదరిగా, భాగస్వామిగా, తల్లిగా, స్నేహితురాలిగా ఎలా నయనతార తన జీవితంలో రాణించిందో ఆ డాక్యుమెంటరీలో చూపించనున్నారు. చంద్రముఖి, ఘజిని, బిగిల్, బాడీగార్డ్, జవాన్ లాంటి చిత్రాల్లో నయనతార నటించారు. 2022లో ఫిల్మ్‌మేకర్ విశ్నేష్ శివన్‌ను ఆమె పెళ్లి చేసుకున్నారు.



## తండేల్ విడుదలపై డైలామా కంటిన్యూ..

టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య నటిస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ తండేల్. చందూ మొండేటి డైరెక్ట్ చేస్తున్నాడు. రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న తండేల్‌లో సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ముందుగా ఈ మూవీని డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు మేకర్స్ ప్రకటించగా.. ఆ తర్వాత విడుదల వాయిదా పడుతుందంటూ తెరపైకి వార్తలు వస్తూనే ఉన్నాయి. విడుదల తేదీపై నెలకొన్న డైలామాపై నాగచైతన్య క్లారిటీ ఇచ్చాడు. క ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నాగచైతన్య మాట్లాడుతూ.. గీతాఆర్ట్స్ ఉత్తమమైన కంటెంట్‌తో ఉత్తమంగా విడుదల చేస్తుంది. కాబట్టి గీతా ఆర్ట్స్‌తో పనిచేసే ఏ యాక్టర్‌కైనా అపారమైన ధైర్యం ఉంటుంది. అందరికీ ఆమోదయోగ్యమైన విడుదల తేదీని అల్లు అరవింద్ ఫిక్స్ చేస్తారు. దీనిపై మేము త్వరలోనే అధికారిక ప్రకటన జారీ చేస్తామన్నాడు. మరోవైపు చందూమొండేటి మాట్లాడుతూ.. గేమ్ ఛేంజర్ విడుదలవుతుందని తెలిసినప్పటి నుంచి అరవింద్ రిలీజ్‌కు నో చెప్తుంటే.. వెంకటేశ్ సినిమా విడుదలవుతుంటే నాగచైతన్య నో చెప్తున్నారు. తండేల్ జనవరి కల్లా రెడీ అవుతుంది. విడుదల తేదీని ముందుకు జరిపే అవకాశాలున్నాయని అన్నాడు చైతూ. ఈ లెక్కన తండేల్ టీం నెట్టింట చక్కర్లు కొడుతున్న వార్తల ప్రకారం రిపబ్లిక్ డే, వాలెంటైన్స్ డేలో ఏదో టైం ఫిక్స్ చేస్తారని పిస్తుంది.

## హనుమాన్ పాత్రధారి రిషబ్‌శెట్టి

ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో రూపొందిన 'హనుమాన్' చిత్రం పాన్ ఇండియా స్థాయిలో అద్భుత విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు సీక్వెల్‌గా 'జై హనుమాన్' చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ దశలో ఉన్న ఈ చిత్రం త్వరలో సెట్స్‌మీదకు వెళ్లనుంది. ఈ సినిమాలో హనుమాన్ పాత్రను ఓ అగ్ర హీరో పోషిస్తారని దర్శకుడు ప్రశాంత్‌వర్మ ఇదివరకే వెల్లడించారు. దీంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మరింతగా అంచనాలు పెరిగాయి. హనుమాన్ పాత్రను పోషించే అవకాశం 'కాంతార' ఫేమ్ రిషబ్‌శెట్టిని వరించింది. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం హనుమాన్ పాత్రలో రిషబ్‌శెట్టి ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఇందులో ఆయన రాముడి విగ్రహాన్ని భక్తిపూర్వకంగా పట్టుకొని కనిపిస్తున్నారు. శ్రీరాముడికి హనుమంతుడు ఇచ్చిన మాటేమిటి అనే అంశం చుట్టూ సీక్వెల్ కథ నడుస్తుందని చెబుతున్నారు. 'హనుమాన్' చిత్రంలో హనుమంతు అనే పాత్రలో కనిపించిన హీరో తేజ సజ్జా..సీక్వెల్‌లోనూ అదే పాత్రను పోషిస్తున్నారు. 'ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్'లో భాగంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. 'జై హనుమాన్' భక్తి, విధేయతలతో కూడిన ఎపిక్ చిత్రమని, ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతినందిస్తుందని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com